


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


## అంబటి రాంబాబు అరెస్ట్

సీఎం చంద్రబాబుపై వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అంబటి అరెస్ట్



ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోప ణలతో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి


ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 32 | ఆదివారం 01 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


# లోకేశ్... జోష్!



## జీఎన్టీయూకేలో పీజీ బాలుర వసతిగృహ భవనాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్, పాల్గొన్న అధికారులు

## జీఎన్టీయూకేలో పీజీ బాలుర వసతిగృహ భవనాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ శుక్రవారం కాకినాడలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజమహేంద్రవరం విమానశ్రయం నుంచి రోడ్డు మార్గం ద్వారా కాకినాడ జేఎన్టీయూకు చేరుకున్న మంత్రి లోకేశ్‌కు స్థానిక ప్రజాప్రతినిధులు, జేఎన్టీయూ అధికారులు స్వాగతం పలికారు. హాలో లోకేశ్ కార్యక్రమం అనంతరం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఐఆర్‌సీ విభాగాధిపతి డాక్టర్ కె.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ ఫెయిర్ పేరుతో ఏర్పాటుచేసిన 20 స్టాల్స్‌ను సందర్శించగా ఆదిత్య విద్యార్థులు రూపొందించిన అరటి దవ్వనుంచి ఆహార ఉత్పత్తుల తయారీ ఆవిష్కరణ, ప్రగ తి విద్యార్థులు రూపొందించిన ద మొబైల్ బ నానా ఎక్స్‌ట్రాక్ట్, రామకృష్ణంరాజు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రూపొందించిన ఇంటెలిజెంట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టం ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి. అనంతరం మంత్రి రూ.10కోట్ల రూసా నిధులతో నిర్మించిన పీజీ బాలుర వసతిగృహ భవనాన్ని ప్రారంభించారు.

# రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

## పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు

## అందుకోసం 700 కోట్లు తగలేశారు

## ల్యాండ్ టైటిలింగ్ యక్ట్‌తో నల్లచట్టం

## కుప్పం పర్యటనలో మండిపడ్డ సిఎం చంద్రబాబు




ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు



# ముగిసిన జనజాతర

## గద్దెలు వీడిన అమ్మవార్లు

## చిలకలగుట్ట చేరిన సమ్మక్క

## జయజయధ్వానాలతో వీడ్కోలు

## ఇళ్లకు పయనమైన భక్త జనం

మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారిని సాగనంపే

# సిగ్గు.. సిగ్గు



## నేడు ఘోరమైన బూతు వాడితే సమర్థనా?

## మందలించకపోగా.. ఫోన్ చేసి మరీ భరోసా

'బోస్‌డికే'.. ఈ పదానికి అర్థం ఏంటో చాలామందికి తెలియదు. సాధారణంగా వాడుకలో ఉన్న పదం. చాలామంది సరదాగా కూడా అనేస్తుంటారు. దీని అర్థం ఏంటన్నది కూడా చాలామంది పట్టించుకోరు.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

## నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు

## అయినా మీకు విచారించే అధికారం లేదు

## ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను

## నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు

## ఏసిపికి తనను విచారించే అధికారమే లేదు

## జూబ్లీహిల్స్ ఏసిపికి మాజీ సిఎం కెసిఆర్ లేఖ

## నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి



జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

# నేడు పార్లమెంట్ ముందుకు

# కేంద్ర బడ్జెట్

## ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం

## ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్

## ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు




# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

## స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ

## రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి

## కాంగ్రెస్ నేతలకు సూచించిన సిఎం రేవంత్



# నేడు అదానీ పర్యటన...?



# లోకేశ్.. జోష్!

రూ.21 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను, డ్రైనేజీలను ప్రారంభించారు. వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్, రిజిస్ట్రార్ శ్రీనివాసరావు ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్యేలు వనమాడి, దివ్య, సత్యప్రభ, వాసు, రంగారావు, ఎమ్మెల్సీలు పద్మశ్రీ, రాజశేఖర్, నవీన్‌కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**విద్యార్థులతో ముఖాముఖి** జేఎన్టీయూకే, జనవరి 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూలో నిర్వహించిన 'హాలో లోకేశ్' కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ శుక్రవా రం విదార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఆ సంభాషణల్లో ముఖ్యాంశాలివి..

**నేను బట్టీపట్టే విద్యార్థిని కాదు** విద్యార్థి యువరాజ్: ఇంజనీరింగ్‌లో రికార్డులు మీరే రాశారా? ఎవరితోనైనా రాయించారా? మీ వైవా ఎలా జరిగింది? లోకేశ్: నేను యూఎస్ఏలోని కార్నిగీమెల్లాన్ కళాశాలలో ఇంజనీరింగ్ చేశాను. నేను బట్టీ పట్టే విద్యార్థిని కాదు క్రిటికల్ ఎనలిటికల్ ఆలో చనపై దృష్టి పెట్టాను. విద్యామంత్రిగా కూడా అలాగే ఆలోచిస్తున్నా. వేరే వాళ్ల పేపర్ చూసి రాయాలనే ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు.

**స్కిల్ గ్యాప్ అన్ని దేశాల్లో ఉంది** విద్యార్థి దిలీప్‌కుమార్: కళాశాలల్లో లీప్ నమూనాలో డిజైనింగ్, టెస్టింగ్, ఇనిస్టిట్యూషనలైజ్ మోడల్ అమలుచేయగలరా?

**లోకేశ్:** ఉన్నతవిద్యనభ్యసించే వారి కోసం ఇ ండస్ట్రీ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా కరిక్యులం రూపొందించి స్కిల్‌గ్యాప్‌ను భర్తీచేస్తున్నాం. స్కిల్‌గ్యాప్ ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఉంది. ఏపీలో క్లస్టర్ ఆధారిత పరిశోధన అవసరం.

**నాకు 90 శాతం హాజరు ఉండేది**

విద్యార్థి కౌశిక్: కళాశాలకు ఎప్పుడైనా బంక్ కొట్టారా? కొడితే ఎక్కడికి వెళ్లేవారు?

**లోకేశ్:** నేను పెద్దగా తరగతులకు బంక్ కొట్టలేదు. నాకు 90శాతం హాజరుఉండేది. బ్రా హ్మణికిమాత్రం 100 శాతం హాజరుండేది. క్లాస్ అయిన తర్వాత మిత్రులతో చర్చించేవాళ్లం.

**కొత్తగా క్వాంటం కంప్యూటింగ్** విద్యార్థిని శ్రావ్య: దావోస్ వెళ్లారు కదా పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగాల కల్పనకు ఎన్ని హామీలు వచ్చాయి?

**లోకేశ్:** మన ప్రత్యేకతలు, అనుకూలతలను చెప్పడానికి దావోస్ వెళ్లాం. రాష్ట్రంలో నూతనంగా క్వాంటం కంప్యూటింగ్‌ను ప్రవేశపెడుతున్నాం. ఇప్పటివరకూ ఏపీలో వివిధ పరిశ్ర మల ద్వారా 4 లక్షల ఉద్యోగాలు వచ్చాయి.

**ఫ్రీ బస్సుల సంఖ్య పెంచుతాం** విద్యార్థి అవినాష్: విద్యార్థులకు రవాణా సౌకర్యం ఇబ్బందిగా ఉంది. కళాశాల, పాఠశాలల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

**లోకేశ్:** ఉచిత బస్సుల సంఖ్యను పెంచుతాం.

**గ్రీన్ ఎనర్జీలో భారత్ లీడర్**

విద్యార్థి విశాల్: గ్రీన్ ఎనర్జీపై మీ పాలసీ ఏంటి?

లోకేశ్: దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ అమ్మోనియా ఎక్స్‌పోర్టు ప్రాజెక్టును ఇటీవల కాకినాడలో ప్రారంభించాం. గ్రీన్ ఎనర్జీలో భారత్ లీడర్ కాబోతోంది.

**ప్లేస్‌మెంట్స్ బాధ్యత వీసీలదే**

విద్యార్థి వాసుదేవ్: ప్రభుత్వ కళాశాలలకు ప్లేస్‌మెంట్స్ రావడంలేదు. ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఇవ్వండి. ప్రొఫెసర్ ఉద్యోగాలను భర్తీ చేయండి?

లోకేశ్: కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్ బాధ్యతలను వీసీలకు అప్పగించాం. ప్లేస్‌మెంట్స్ బాధ్యత కూ డా వారిదే. ఫీజు రీఇంబర్స్‌మెంట్ జమచేస్తాం. గత బకాయిలను కూడా చెల్లిస్తాం.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు. 'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్‌లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్‌మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

# నేడు అదానీ పర్యటన...?

శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి మం డలం దాడితోట సవు పంలో నిర్మిస్తున్న పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్టును పరిశీలించేందుకు గౌతమ్ అదాని ఆదివారం వస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది. కడప జిల్లా అధికారులు ఆయన పర్యటనకు ఏర్పాట్లు చేశారని సమాచారం. తాడిమర్రి మండలంల మొత్తం 408 ఎకరాల విస్తీర్ణంలో 500 మెగావాట్ల సామర్థ్యంతో అదానీ కంపెనీ పంప్డ్ స్టోరేజ్‌హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది.

# డిపాజిట్లను, ఈక్విటీలను ఒకే రకంగా చూడాలి

### పన్నుల సమానత్వం పాటిస్తే మంచిది:ఎస్‌బిఐ చీఫ్

బ్యాంకు డిపాజిట్లు, ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ల నుంచి వచ్చే రిటర్నులపై పన్ను విషయంలో సమానత్వం ఉండాలని ఎస్‌బిఐ ఛైర్మన్ కోరారు. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. మంబయిలో జరిగిన ఓ బ్యాంక్ ఈవెంట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ కు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పొదుపు సాధనాల విషయంలో ప్రపంచంలో ఎక్కడా అసమానతలు లేవని, భారత్‌లోనూ ఇదే విధానం ఉండాలన్నారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై పన్ను శ్లాబు ప్రకారం 30 శాతం వరకు పన్ను పడుతోంది. అదే లిస్టెడ్ ఈక్విటీలపై లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ కింద రూ.1.25 లక్షలు దాటాక 12.5 శాతం, షార్ట్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్‌పై 15-20 శాతం మాత్రమే పన్ను పడుతోంది. ఈ కారణంగానే మదుపుదారులు ఎక్కువ రిటర్నుల కోసం ఈక్విటీ మార్కెట్లవైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుముఖం పడుతున్నాయని, రుణాల జారీకి నిధుల కొరత ఏర్పడుతోందని బ్యాంకర్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈక్విటీ, బ్యాంకు డిపాజిట్లను ఒకే విధంగా పరిగణించాలని శ్రీనివాసులు శెట్టి కోరారు. ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్లకు గతంలో ఇచ్చిన పన్ను ప్రోత్సాహకాలు అప్పటి పరిస్థితులకు సరైనవే.. కావొచ్చని, ఇప్పుడు ఈక్విటీ మార్కెట్లపై ఆసక్తి పెరిగిన నేపథ్యంలో ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

### గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి

### అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత

### మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్

ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

# అంబటి రాంబాబు అరెస్ట్

అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరులోని నవభారత్ నగర్ లోని నివాసం నుంచి ఆయనను తీవ్ర ఉద్రిక్తత మధ్య పోలీసు వాహనంలోకి ఎక్కించి తరలించారు. వివరాల్లోకి వెళితే, గుంటూరులో తిరుమల లడ్డూల్లో నెయ్యి కల్తీ జరిగిందంటూ టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వివాదంపై స్పందిస్తూ అంబటి రాంబాబు ముఖ్యమంత్రిని ఉద్దేశించి తీవ్రమైన, అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు గుంటూరులోని అంబటి నివాసం వద్దకు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు. దాదాపు 6 గంటలకు పైగా నిరసన కొనసాగింది. ఈ క్రమంలో ఆయన ఇంటిపై రాళ్లు రువ్వడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాజీ చౌదరి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నల్లపాడు పోలీసులు అంబటిపై కేసు నమోదు చేశారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ, పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి ప్రత్యేక వజ్రవాహనంలో అక్కడి నుంచి తరలించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు కూడా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలాక్సీ గ్రానైట్‌తో సర్వే రాళ్లు వేశారని, దానిపై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండిపడ్డారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత ఘోరమైన చట్టం చేసి తనదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని.. తాము అధికారంలోకి రాగానే రద్దు చేశామని.. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నామని తెలిపారు.. దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. 'ప్రతి నెలా రూ. 2,730 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. పెన్షన్ల కోసం తమిళనాడులో రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి. ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాలు, విద్యా రంగంలో అమలు చేశా' అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. 33 శాతం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 'భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఎంపీలు, ఎమ్మెల్యేలుగా అవుతారు. కుప్పం జలకళను సంతరించు కుంది. హంద్రీ - నీవాతో కాలువ ద్వారా కుప్పంలో అన్ని చెరువులూ కృష్ణా జలాలతో నిండాయి. హంద్రీ - నీవాతో అనంతపురానికి నీళ్లిచ్చాం. 10 లక్షల చెక్ డ్యాంలు నిర్మించాం. హంద్రీ - నీవా, గాలేరు - నగరితో సహా రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. దేశంలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు ఉంది. దీన్ని రెట్టింపు చేసి 500 లక్షల మెట్రిక్ టన్నుల సాగు సాధిస్తాం. కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు ఉన్నాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సిగ్గు.. సిగ్గు

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన్ను టీడీపీ నేత పట్టాభి బోస్‌డికే అన్నారని నాడు వైసీపీ శ్రేణులు రచ్చ రచ్చ చేశాయి. విజయవాడలోని ఆయన ఇంటికి వెళ్లి మరీ వైసీపీ గూండాలు విధ్వంసం సృష్టించా రు. ఆ సమయంలో ఇంట్లో పట్టాభి లేకపోవడంతో బతికిపోయారు. వెంటనే పట్టాభిపై పోలీసులతో కేసులు పెట్టించి అరెస్ట్ చేయించి నానా రభస చేశారు. నాడు వైసీపీ నేతలు డిక్షనరీల్లో బోస్‌డికే పదానికి అర్థాలు వెదికి.. ప్రెస్‌మీట్లు పె ట్టి.. జగన్‌కు ఘోర అవమానం జరిగిందని ఆరోపించారు. నాడు ఎవరికీ అర్థం కాని బోస్‌డికే పదం అన్నందుకు వైసీపీ శ్రేణులు రెచ్చిపోయాయి. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబును తీవ్ర అసభ్య పదజాలంతో దూషించి, బూతు ఉచ్చరిస్తే కోపం రాదా? అయినా అంబటి రాంబాబును జగన్ నిస్సిగ్గుగా సమర్థిస్తున్నారు. ఫోన్ చేసి భరోసా ఇస్తున్నారు.

# ముగిసిన జనజాతర

క్రతువులో గిరిజన సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్లు.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు. పూజారుల బృందానికి చుట్టూ మూడంచెల భద్రతతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సహా పలువురు ఉన్నతాధికారులు వనప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. మొత్తంగా మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల వనప్రవేశంతో వన జాతర పూర్తయ్యింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ దేవతల వనప్రవేశం కార్యక్రమం ఆరంభమయ్యింది. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ మహాఘట్టం జనవరి 28 నుంచి 31వరకు జరుగగా.. శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. సమ్మక్క ప్రధాన పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యలు పూజల అనంతరం వనప్రవేశం చేయిస్తారు. సమ్మక్కతల్లి చిలుకల గుట్టకు వెళ్లనుండగా సారలమ్మ కన్నెపల్లికి చేరుకోనున్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండలం కొండాయికి గోవిందరాజు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల కు పగిడిద్ద రాజును తిరిగి చేర్చనున్నారు. ఈ తంతుతో మహాజాతర ముగిసింది. అమ్మవార్ల దర్శనం అనంతరం మళ్లీ వస్తాం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు పయనమయ్యారు. జాతరలో చివరిరోజు మేడారంలోని వనదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ అమ్మవార్లకి మొక్కులను సమర్పించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడ్డారు. దర్శనం సాఫీగా జరిగినా, రిటర్న్ జర్నీ ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని వాపోయారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.

తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# ప్రజల వద్దకే పాలన





## ప్రజల వద్దకే పాలన - జూలేపల్లెలోని ఇంటింటికి చేరుకొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక ) నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం జూలేపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు రాష్ట్ర మంత్రివర్యులు చీవీణ ఫరూక్ గారు స్వయంగా వెళ్లి, పెన్షన్ మొత్తాన్ని పుష్పగుచ్ఛాలలో ఉంచి గౌరవప్రదంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి చీవీణ ఫరూక్ గారు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని మరింత మానవీయంగా ప్రజలకు చేరువగా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యగా ఒక రోజు ముందుగానే జనవరి 31వ తేదీనే పెన్షన్‌ను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వ ప్రజాకేంద్రిత పాలనకు స్పష్టమైన నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పేద వృద్ధులు,వితంతువులు, వికలాంగులు, నిరాశ్రయుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడి ఇంటి తలుపు తట్టేలా అధికారులు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేస్తున్నారని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కూటమి ప్రభుత్వం పట్ల, ముఖ్యంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ప్రజారంజక, బాధ్యతాయుత పాలనకు హృదయపూర్వక కృతజ్ఞతలను మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి ఘనియా గారు, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ గారు, జిల్లా అధికారులు, గోస్పాడు మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడు ఎన్‌హెచ్-67పై ఘోర రోడ్డు ప్రమాదం

## బైక్‌ను ఢీకొన్న కారు..బైక్ పై వెళుతున్న వ్యక్తి మృతి



మర్రిపాడు జనవరి 31 నంది పత్రిక: మర్రిపాడు మండల కేంద్రానికి సమీపంలోని జాతీయ రహదారి చీఎ67 పై శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న కారు ఒక బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికుల వివరణ మేరకు బైక్‌పై మర్రిపాడు వైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కారు అదుపుతప్పి ఢీకొట్టిందని... ఢీకొన్న వెంటనే బైక్ రోడ్డుపై పడిపోగా ప్రయాణికుడు తీవ్ర గాయాలపాలయ్యాడని. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి గాయపడిన వ్యక్తిని హుటాహుటిన ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రభుత్వ హాస్పిటల్ చేరుకునే లోపే మార్గమధ్యంలో అతను మృతి చెందినట్లు సమాచారం.ఈ ఘటనాస్థలానికి మర్రిపాడు పోలీసులు చేరుకుని ప్రమాదానికి గల కారణాలకొరకు దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.జాతీయ రహదారిపై వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని పోలీసులు సూచించారు.

# అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్ పోస్టర్స్ ఆవిష్కరించిన మంత్రి ఫరూక్

### చదరంగానికి బాలలలో ప్రాచుర్యం పెరిగింది: మంత్రి ఫరూక్
### నంద్యాలలో ఫిబ్రవరి 21,22వ తేదీలలో టోర్నమెంట్
### నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో
### వేదిక: రామకృష్ణ పి.జి.కాలేజీ ప్రాంగణం
### 3 లక్షల రూపాయల నగదు బహుమతులు



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక ) ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్,ఆంధ్ర చెస్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో,నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఫిబ్రవరి 21,22వ తేదీలలో నంద్యాల ఎస్.బి.ఐ కాలనీలో ఉన్న శ్రీ రామకృష్ణ డిగ్రీ,పీజీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఫీడే రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ పోటీ వివరాలతో కూడిన పోస్టర్స్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ నంద్యాలలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.జి.రవికృష్ణ, కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ చదరంగం క్రీడ పట్ల బాలలలో ఇటీవల ఆసక్తి పెరిగిందని అన్నారు.నంద్యాలలో మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ ఫీడే రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం చదరంగం క్రీడ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రథమ బహుమతి 30 వేల రూపాయలు,ద్వితీయ బహుమతి 20 వేల రూపాయలు,తృతీయ బహుమతి 15 వేల రూపాయలు కలిపి మొత్తం మూడు లక్షల రూపాయల నగదు బహుమతులతో పాటు వివిధ విభాగాలలో విజేతలకు ట్రోఫీలను, పతకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ లోపు పాల్గొనదలచిన క్రీడాకారులు ఒ౹ఒ౹.ఖజూౖఫ్రవం.శీతీస్త్ర లో పేర్లు నమోదు చేసుకోవల్సి ఉంటుందని,అంతర్జాతీయ ఫిడే రేటింగ్ మెరుగుపరచుకోవడానికి, రేటింగ్ లేని క్రీడాకారులు కొత్తగా రేటింగ్ తెచ్చుకోవడానికి ఈ టోర్నమెంట్ ఉపకరిస్తుందని అన్నారు. ఈ సదవకాశాన్ని చెస్ క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ సభ్యత్వం కలిగి ఉండాలని,సభ్యత్వం ఉన్నవారు 2025-26 వ సంవత్సరానికి సభ్యత్వం రెన్యువల్ చేసుకోవలసి ఉంటుందని తెలిపారు.కొత్తగా ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ సభ్యత్వం చేసుకోవాలనుకునే వారు బాలాజీ కాంప్లెక్స్ లోని కళారాధన కార్యాలయం పై అంతస్తులు ఉన్న చెస్ అకాడమీలో సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల మధ్యలో సంప్రదించాలని సూచించారు. ఇతర వివరాలను 9010451585 ఫోన్ నెంబర్ లో తెలుసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ ఉపాధ్యక్షులు జనార్ధన రెడ్డి పాల్గొన్నారు.

# నంద్యాలలో బంగారు దుకాణాల యాజమానులా మజాకానా.

## బంగారు ధరలు పెరిగితే వెంటనే పెంచేస్తారు.

## బంగారు,వెండి ధరలు తగ్గితే స్టాక్ లేదంటున్న వ్యాపారులు.

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక ) ప్రపంచవ్యాప్తంగా కొద్ది రోజులుగా బంగారు,వెండి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.గతంలో తులం బంగారు 70 వేలు,కేజీ వెండి 70 వేలకు దొరికేది.గత కొన్ని నెలల నుంచి బంగారు,వెండి ధరలు పేద,మధ్య తరగతి ప్రజలు కొనలేని విధంగా చేరుకుంది.ఇటీవల బంగారు తులం లక్షా ఎనభై వేలకు చేరుకుంది.వెండి దాదాపు నాలుగు లక్షల ,ఇరవై వేలకు చేరిపోయింది.ఈ నేపథ్యంలోనే బంగారు,వెండి కొనుగోలు చేయాలంటే భయపడే పరిస్థితి నెలకొంది.ఫిబ్రవరి తర్వాత పెళ్ళిళ్ళు మొదలవుతాయని అందరికీ తెలిసిందే.పెళ్ళిళ్ళకు బంగారు,వెండి కొనుగోలు చేయడం సర్వ సాధారణమే.బంగారు,వెండి ధరలు పెరగడంతో కొనుగోళ్లు మందగించాయి.దుకాణం దారులు మాత్రం ధరలు పెరిగితే మాత్రం వెంటనే ధరలు పెంచేస్తారు.ధరలు ఒక వేళ భారీగా తగ్గితే మాత్రం వారి నోటి వెంట వచ్చే సమాధానం ఒక్కటే మాకు ఇంకా సమాచారం రాలేదు అని ఒక మాట,మా వద్ద స్టాక్ లేదని ఒక మాట చెప్పడం విశేషం.ఈ నేపథ్యంలోనే నంద్యాలలో బంగారు వ్యాపారుల రూటే సపరేటు అన్న విధంగా ప్రవర్తిస్తున్నారు.శుక్రవారం విపణి విధుల్లో ఒక్కసారిగా బంగారు తులానికి 15 వేలు,వెండి కిలోకు 65 వేలు తగ్గడం ఊహించని పరిణామం.రోజు,రోజుకు పెరుగుతున్న బంగారు,వెండి ధరలు ఒక్కసారిగా పెద్ద మొత్తంలో తగ్గడంతో కొందరు దుకాణాల వద్దకు వెళ్లి కొనుగోలు చేయాలనుకునే వారికి షాక్ కొట్టే మాటలు విని చేసేది ఏమి లేక వెనుతిరిగిపోతున్నారు.వ్యాపారులు పెరిగితే పెంచుతారు కానీ తగ్గితే మాత్రం స్టాక్ లేదని చెప్పడం మంచి పద్ధతి కాదని చెపుతున్నారు.బంగారు వ్యాపారుల దోపిడి అంతా ఇంతా కాదని కొందరు వాపోతున్నారు.బంగారు వస్తువులు కొన్నా,అమ్మినా తరుగులు వారు చెప్పినట్టే ఇచ్చుకోవాల్సిందే.బంగారు దుకాణాల్లో వారు కొనుగోలు చేసేది అంతా జీరోలోనే అని తెలుస్తోంది.ఎంత కొన్నారు,ఎంత విక్రయిస్తున్నారు అనే లెక్కలు అంతా గోప్యమే.ప్రతి దుకాణంలో అంతా అనామత్ చీటీలు గోప్యం గా ఉంటాయి.సంబంధించిన అధికారులు బంగారు దుకాణాలపై తనికీలు లేకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.బంగారు,వెండి ధరలు పెరిగినప్పుడు ఎలా విక్రయాలు చేస్తారో ,తగ్గినప్పుడు కూడా అలాగే విక్రయాలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాసులుకు పరామర్శ.

## మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా





నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణం ప్రజాశక్తి సీనియర్ రిపోర్టర్, అక్రిడేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు గుండె సమస్యతో బాధపడుతూ ఇండస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ బాషా, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్ వెళ్లి పరామర్శించారు. అలాగే డాక్టర్ క్రాంతి చైతన్య తో మాట్లాడి శ్రీనివాసులు కు మంచి వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కోరారు వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.

# సఫాయి కార్మికుల కడుపు కొడుతున్న సులభ్ ఇంటర్నేషనల్

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణం లో పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రం చేసే 40 మంది సఫాయి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా సులభ్ ఇంటర్నేషనల్ శ్రమ దోపిడీ చేస్తూ కార్మికుల కడుపు కొడుతున్నదని ూ×ుఖజ తెలిపింది. ఈ సందర్భంగా ూ×ుఖజ నంద్యాల జిల్లా సమితి సభ్యులు పి.మురళీధర్, పట్టణ సమితి అధ్యక్షుడు భూమని శ్రీనివాస్,కార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత 10 సంవత్సరములుగా నంద్యాల మున్సిపాలిటీ లో పబ్లిక్ టాయిలెట్స్ మెయింటెన్స్ కాంట్రాక్ట్ పొందిన సులభ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంధ సేవా సంస్థ 26 సంవత్సరములుగా పనిచేస్తున్న సఫాయి కార్మికులైన దళిత మరియు పేద మహిళలకు ప్రతి సంవత్సరం వేతనాలు పెంచుతామని నిరక్షరాస్యులైన వీరికి ఆశపెట్టి 10 మందికి నెలకు 6500 రూపాయలు,7 మందికి 7000 రూపాయలు,5 మందికి 7500 రూపాయలు,12 మందికి 8000 రూపాయలు ,6 మందికి 10000 ఇస్తున్నారు.ూ×ుఖజ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తర్వాత 3 నెలలుగా 6 మందికి 10000 రూపాయలు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ నోటిఫికేషన్ ప్రకారం సఫాయి కార్మికులకు నెలకు 16,411 రూపాయలు ఇవ్వాల్సివుంది.అయితే సులభ్ ఇంటర్నేషనల్ నంద్యాల మున్సిపాలిటీ నుండి నెలకు 7,21,000 రూపాయలు ప్రజాధనం కొల్లగొడుతున్నారు. 4 నెలలు,5 నెలలు జీతాలు ఇవ్వకపోవడం అడ్వాన్సుల పేరుతో డబ్బులు ఇచ్చి అధిక వడ్డీలు నంద్యాల సులభ్ ఇంచార్జీ సంజీవ్ కుమార్ వసూలు చేస్తున్నారు.సఫాయి కార్మికులైన వీరికి యూనిఫాం గానీ గ్లోవ్స్,చెప్పులు, సబ్బులు ఇవ్వడం లేదు. టాయిలెట్స్ శుభ్రం చేయడానికి సక్రమంగా ఫినాయిల్ మరియు క్లీనింగ్ మెటీరియల్ సరఫరా చేయడం లేదు.సఫాయి కార్మికుల పునరావాస చట్టం-2013 ప్రకారం రావల్సిన ప్రయోజనాలు ఏవీ వీరికి అందడం లేదు.పైగా వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమదోపిడి సులభ్ చేస్తున్నది.40 మంది సఫాయి కార్మికులు వుంటే 44 మందిని సులభ్ ఇంటర్నేషనల్ ఇన్చార్జి బిహార్ నుంచి వచ్చిన సంజీవ్ కుమార్ చూపిస్తున్నాడు. అదేవిధంగా కలెక్టర్ ఆఫీస్,జాయింట్ కలెక్టర్ బంగ్లా,టెలికాం ఆఫీస్,=&దీ మరియు పట్టణ వ్యాప్తంగా వున్న యూరినల్స్ టాయిలెట్స్ శుభ్రం చేయడానికి ఈ సఫాయి కార్మికులనే ఉపయోగించుకుంటూ అదనంగా బిల్లులు సంజీవకుమార్ పొందుతున్నారు.కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నారు. ఈ సఫాయి కార్మికులపై దోపిడీ గురించి సులభ్ ఇంటర్నేషనల్ ఢిల్లీ లో వున్న ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ విజయ్ కుమార్ ఝా కు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది.ూ×ుఖజ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ , మున్సిపాలిటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మరియు ూ౹ూ. మునిసిపల్ డైరెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.ఐతే 9-10-2025 న అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సమక్షంలో అందరికీ నెలకు 10000 రూపాయలు ఇస్తానని సులభ్ ఇంచార్జీ సంజీవ్ కుమార్ ఒప్పుకొని 6 మందికి మాత్రమే ఇస్తున్నాడు. ఈ దోపిడి పై ూ×ుఖజ నాయకత్వం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి నందుకు సులభ్ ఇంచార్జీ నలుగురు కార్మికులను పని నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించారు.ఈ విధంగా కార్మికుల మధ్య వేతనాల్లో , పనివేళల్లో విబేధాలు సృష్టిస్తున్నారు.విభజించి పాలించు అనే బ్రిటిష్ నీతిని సులభ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంధ సేవా సంస్థ పాటిస్తున్నది. అత్యంత క్రింది స్థాయి పనిచేస్తున్న సఫాయి కార్మికులకు అన్యాయం చేస్తున్నది.కొంత మంది మున్సిపాలిటీ సిబ్బంది సులభ్ అవినీతికి మద్దతు తెలుపుతుండడం గమనార్హం.ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు సఫాయి కార్మికులకు అన్యాయం చేస్తున్న సులభ్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంధ సేవా సంస్థ పై చర్యలు తీసుకోవాలని సఫాయి కార్మికులకు న్యాయం చేయాలని ూ×ుఖజ డిమాండ్ చేస్తున్నది.

# పేద ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్





నంద్యాల/గోస్పాడు, జనవరి 31(నంది పత్రిక):- రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వివిధ రకాల పెన్షన్లను పెద్ద ఎత్తున పంపిణీ చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. శనివారం నంద్యాల జిల్లా గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా తో కలిసి మంత్రి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీననే వివిధ కేటగిరీల కింద పెన్షన్ల మొత్తాలను లబ్ధిదారుల ఇంటి వద్దకే అందజేస్తోందని అన్నారు. ఒకటో తేది ఆదివారం లేదా ప్రభుత్వ సెలవు దినమైతే, ఒక రోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర వర్గాలకు నెలకు రూ.4,000, రూ.6,000, రూ.10,000 చొప్పున పెన్షన్లు నిరంతరాయంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. జిల్లెల్ల గ్రామంలో తాగునీటి సమస్య, చెరువు పునరుద్ధరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రజకులు ఇబ్బంది పడకుండా చెరువుకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిష్కరిస్తామని అన్నారు. అలాగే రోడ్ల విస్తరణలో భాగంగా నిర్మాణాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించడంతో పాటు నష్ట పరిహారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి అధికారులు, ప్రజలు కలిసికట్టుగా పనిచే యాలని గ్రామ పెద్దలను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, చెరువుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల ద్వారా సమీక్షించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు,గ్రామపెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ డ్రైవర్లకు అవగాహన కల్పించిన నాగార్జున రెడ్డి

## నియమాలే రక్షణ కవచం రోడ్డు సేఫ్టీపై శిక్షణ

## నంద్యాల వెహికల్ ఫిట్నెస్ శివ శంకర్ ఎంటర్‌ప్రైజెస్‌లో

## రోడ్డు సేఫ్టీ మాసోత్సవాల సందర్భంగా శిక్షణ కార్యక్రమం

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణ శివారులోని శివ శంకర్ ఎంటర్‌ప్రైజెస్‌లో రోడ్డు సేఫ్టీ మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధినేత, ఆడిటర్ నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని డ్రైవర్లు, సిబ్బందికి రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలపై వివరించారు. వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాలు, ప్రమాదాలను నివారించే మార్గాలపై ఆయన స్పష్టంగా అవగాహన కల్పించారు. డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం వల్ల కలిగే నష్టాలను వివరించి, భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీకి సంబంధించిన శిక్షణ గైడ్‌లైన్స్‌ను అందిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డ్రైవర్లు, సిబ్బంది పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



# కైలాసద్వారం వద్ద ఏర్పాట్ల పరిశీలన





**శ్రీశైలం జనవరి 31 (నంది పత్రిక)** కైలాసద్వారం వద్ద మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి

**అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశం**

**అధికారులకు దిశానిర్దేశం** ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఉత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి ఇందులో భాగంగా ( 31.01.2026) ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు దేవస్థానం ఇంజనీరింగ్ మరియు అధికారులతో కలిసి కైలాసద్వారం, హాటకేశ్వరం, ఫాలధార పంచధార ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా కాలిబాటలో వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ముందుగా కైలాసద్వారం వద్ద భక్తులు సేద తీరేందుకు వీలుగా వేయబడిన తాత్కాలిక చలువపందిర్లను (తాత్కాలిక షెడ్లు) పరిశీలించారు. తరువాత ఉత్సవాల సందర్భంగా ఈ షెడ్లకు మంచినీటి వసతి, తాత్కాలిక విద్యుద్దీకరణ మొదలైన ఏర్పాట్లను చేయాలన్నారు. కైలాసద్వారం వద్ద మరియు భీమునికొలను మెట్ల మార్గంలో నిరంతరం మంచినీటి సరఫరా జరుగుతుండాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కైలాసద్వారం వద్ద గల 20వేల లీటర్ల సామర్థ్యపు శాశ్వత మంచినీటిట్యాంకు (ఆర్.సి.సి ట్యాంకు)నకు నిరంతరం మంచినీటిని సరఫరా జరుగుతుండా లన్నారు.. అదేవిధంగా కైలాసద్వారం వద్ద గతంలో వలెనే 5వేల లీటర్ల సామర్థ్యం గల మరో 8 సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా కైలాసద్వారం నుండి భీమునికొలను మార్గములో 1000 లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను కనీసం 6చోట్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కైలాసద్వారం వద్ద మొత్తం 60వేల లీటర్లు నీరు వుండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కైలాసద్వారం దగ్గర మరియు కైలాసద్వారం హటకేశ్వరం వద్ద భక్తులు అన్నదానం చేసే ప్రదేశాలను పరిశీలించారు. అన్నదానం చేస్తున్న భక్తబృందాలు, స్వచ్ఛందసేవాసంస్థలకు దేవస్థానం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో కైలాసద్వారం వద్ద ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలిబాటతో వచ్చే భక్తులు ప్రధానంగా కాలిబొబ్బలు, ఒళ్లనొప్పులు మొదలైన ఇబ్బందులతో బాధపడుతుంటారని, ఈ సమస్యలకు సంబంధించిన మాత్రలు, పూతమందులు (ఆయింట్‌మెంట్) మొదలైనవి అందుబాటులో వుంచాలన్నారు. అదేవిధంగా కైలాసద్వారం మరియు పరిసరాలను, భీమునికొలను మెట్ల ప్రారంభ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు.

ముఖ్యంగా కైలాసద్వారం వద్ద జనరేటర్ ఏర్పాటు చేసి తాత్కాలిక విద్యుద్దీకరణ ఏర్పాటు చేయాలని ఆదేశించారు తరువాత కార్యనిర్వహణాధికారివారు హాటకేశ్వర ప్రాంతాన్ని పరిశీలించారు. హాటకేశ్వరాలయం వద్ద దేవస్థానం నిర్మిస్తున్న నీటిసంపు నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సంపు నీటినిల్వ సామర్థ్యం 3.90 లక్షల లీటర్లు. ఈ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే నిర్మాణంలో పూర్తి నాణ్యతను పాటించాలన్నారు.

తరువాత హాటకేశ్వరం వద్ద దేవస్థానం నిర్మిస్తున్న జల్లుస్నానాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు యం. నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహ ణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి.వి. సుబ్బారెడ్డి, పి. చంద్రశేఖరశాస్త్రి, అసిస్టెంట్ ఇంజనీర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీ యం. పరమేశుడు, ఫారెస్ట్ బీట్ ఆఫీసరు శ్రీ ఆర్. బాలాజీ కూడా పాల్గొన్నారు.





# కూలీ పనుల నుంచి కొలువుల వరకు.. విజయలక్ష్మి 'విజయ' గాథ!

## రెక్కాడితే గానీ డొక్కాడని స్థితి.. కష్టాల కడలిలోనూ వీడని పట్టుదల గ్రూప్-2లో ఏఎస్వోగా ఎంపికైన యల్లావత్తుల వాసి



**రుద్రవరం ప్రతినిధి జనవరి 31 (నంది పత్రిక):** ఆమె పేరులోనే కాదు.. పట్టుదలలోనూ విజయం ఉంది. పూరి గుడిసెలో పుట్టినా, కూలీ పనులకు వెళ్తూ చదువుకున్నా, విధి వెక్కిరించినా వెనకడుగు వేయలేదు. చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా, భర్త అనారోగ్యంతో మంచాన పడినా కుంగిపోకుండా పోరాడి.. లక్షలాది మంది పోటీ పడే గ్రూప్–2 పరీక్షలో ఏఎస్వో (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్)గా ఉద్యోగం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు రుద్రవరం మండలం యల్లావత్తుల గ్రామానికి చెందిన విజయలక్ష్మి.

**కూలీ పనులే పాఠశాలగా..** పేద వ్యవసాయ కూలీల కుటుంబంలో ఐదుగురు సంతానంలో చిన్నమ్మాయిగా పుట్టిన విజయలక్ష్మికి చదువంటే మక్కువ. పదో తరగతి వరకు గ్రామంలోనే చదివి, నంద్యాల ప్రభుత్వ కళాశాలలో ఇంటర్, ప్రైవేటులో డిగ్రీ పూర్తి చేశారు. చదువుకునే రోజుల్లోనూ కుటుంబానికి ఆసరాగా తానూ కూలీ పనులకు వెళ్లేవారు. 2018లో ప్రేమ వివాహం చేసుకున్న తర్వాత పెద్దల ఆదరణ కరువైనా, భర్త చెన్నయ్య తోడుతో కష్టపడుతూ జీవనం సాగించారు.

**మలుపు తిప్పిన ప్రమాదం..** గ్రూప్–2 సాధించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లో శిక్షణ తీసుకుంటున్న సమయంలో విధి ఆమెను పరీక్షించింది. 2023లో జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త కాలు విరిగి మంచాన పడ్డారు. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో కోచింగ్ ఆపేసి స్వగ్రామానికి తిరిగి వచ్చేశారు. అటు భర్తకు సేవ చేస్తూనే, ఇటు సంసారాన్ని ఈదడానికి ఉపాధి హామీ పనులకు వెళ్లారు.

**పగలు మట్టి పని.. రాత్రి పుస్తకాలతో కుస్తీ..** ఉద్యోగం సాధిస్తేనే కష్టాలు తీరుతాయని నమ్మిన విజయలక్ష్మి, ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకున్నారు. పగలు ఎండలో మట్టి పనులు చేస్తూనే, మనసులో చదువుకున్న అంశాలను మననం చేసుకునేవారు. రాత్రి ఇంటికి రాగానే అలసటను పక్కన పెట్టి, అర్ధరాత్రి 12 గంటల వరకు పుస్తకాలతో గడిపేవారు. కోచింగ్ లేకపోయినా సొంతంగా నోట్స్ తయారు చేసుకుని, నిరంతర సాధనతో లక్ష్యాన్ని ముద్దాడారు.

**నేటికీ కూలీ పనులకే..** ఫలితాలు వెలువడి ఏఎస్వోగా ఎంపికైనట్లు తెలిసినా విజయలక్ష్మిలో గర్వం లేదు. "ఆశించిన ఫలితం రావడం సంతోషంగా ఉంది. ఇప్పటికీ జీవనం కోసం కూలీ పనులకు వెళ్తున్నాను" అని ఆమె కన్నీటి పర్యంతమవుతూ చెప్పడం ఆమె నిరాడంబరతకు నిదర్శనం. ఒక సామాన్య మహిళ అసాధారణ విజయం సాధించిన తీరుపై మండల వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## ఈరోజు గడివేముల గ్రామం లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవనీయులు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**నంది పత్రిక గడివేముల** గడివేముల మండలం ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేశారు, ఒకరోజు ముందే పెన్షన్ తీసుకున్న పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో గదివేముల పి ఏ సి ఎస్.మరియు ఎక్స్. మండల కన్వీనర్ దేశం సత్య నారాయణ రెడ్డి. మరియు మండల కన్వీనర్ పంట దిలీప్ రెడ్డి గారు, మాజీ ఎంపీపీ వంగల శ్రీనివాసరెడ్డి ,బి.సీతారామిరెడ్డి గారు,గ్రామ నాయకులు ఎస్.ఏ. రఫీ, ఫరూక్, సుభద్రమ్మ, ఈశ్వరరెడ్డి సుకుమార్ ఆచారి,బి.రమణారెడ్డి , శ్రీకాంత్,డి.సంజీవరెడ్డి, రామచంద్ర రెడ్డి, మరియుగదివేముల గ్రామ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం నీ విజయ వంతం చేశారు.

## ప్రతి ఎకరాకు నీటిని అందిస్తామని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**నంది పత్రిక గడివేముల** గడివేముల మండలం పెసరవాయి గ్రామంలోని కేసీ కెనాల్ కాలువకు నీటి విడుదల సందర్భంగా రైతులు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ వరకు కేసీ కెనాల్‌కు నీళ్లు అందిస్తామని, ప్రతి రైతు నీటిని పొదుపుగా వాడుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు అధైర్యపడవద్దని, ఇది రైతు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయిన సమయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారని విమర్శించారు. తుంగభద్ర గేట్ల మరమ్మత్తులకు 55 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని గుర్తుచేస్తూ, వైసీపీ నాయకులు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడడం దొంగను దొంగ అన్నట్టుగా ఉందని అన్నారు. వైసీపీ నాయకులు ఆదాయం కోసం ఏ పనికైనా సిద్ధపడతారని, కోట్ల రూపాయల మట్టిని అమ్ముకున్నారే కానీ ప్రజా సంక్షేమాన్ని మరిచారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ తీరును, నేడు కూటమి ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న పనులను రైతులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి. దేశం సత్యనారాయణరెడ్డి. పంట రామచంద్రారెడ్డి. సీనియర్ టిడిపి నాయకుడు సీతారాం రెడ్డి.ఒడ్డు లక్ష్మీదేవి. అనసూయమ్మ. మరియు రైతులు.టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ నివాసంలో బల్మూరి వెంకట్ కీలక వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీతో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ నివాసంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎంతటి పెద్దవారైనా పార్టీ నిర్ణయం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఎంత సీనియర్ నాయకుడైనా పార్టీ నిర్ణయమే తుది నిర్ణయమని అన్నారు. సీనియర్ అయినా, జూనియర్ అయినా పార్టీ ఒక నిర్ణయం తీసుకుంటే దానిని వ్యతిరేకించకూడదని అన్నారు. పార్టీలో సుదీర్ఘంగా ఉన్న నాయకుడు కదా అని కాస్త ఓపికతో ఉంటామని, కానీ ఎక్కువ కాలం ఇలాగే వ్యవహరిస్తూ పార్టీకి నష్టం చేకూరిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు తాను ఒక వ్యక్తిని ఉద్దేశించి మాట్లాడటం లేదని, పీసీసీ ఉపాధ్యక్షుడిగా ఇది తన బాధ్యత అన్నారు. పార్టీకి నష్టం చేకూర్చే పనులు చేస్తే నష్టపోయేది మనమేనని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులను కాంగ్రెస్ గెలుచుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



**రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**వాహనాల్లో అధిక లోడింగ్‌కు తావులేదు**

**37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్**

**డ్రైవర్లు ప్రమాదం జరగక ముందే అప్రమత్తంగా ఉండాలి**

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక )** వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. వాహనాలలో అధిక లోడింగ్ చేయడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని, దీనిపై డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని విజయ పాల డైరీ సమీపంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారితో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఓ శివారెడ్డి, ఆర్ & బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్, చాపిరేవుల టోల్ ప్లాజా అధికారులు, లారీ మరియు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాహనాల సంఖ్య పెరగడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని, అందువల్ల ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని, మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. ఫోన్ కాల్ వచ్చినప్పుడు వాహనాన్ని పక్కకు నిలిపి మాట్లాడాలని, డ్రైవింగ్ చేస్తూనే ఫోన్ మాట్లాడడం పెద్ద తప్పిదమని హెచ్చరించారు. ఒక ప్రమాదాన్ని నివారిస్తే ఒక తరాన్ని కాపాడినట్లేనని, డ్రైవర్లు అత్యంత అప్రమత్తతతో వాహనాలు నడపాలని అన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవ్వరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రాకుండా రవాణా శాఖ అధికారులు జిల్లాలో ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో పక్కా ప్రణాళిక రూపొందించి ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, అండర్ పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాల వల్లే ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ గుర్తించి, మన ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని స్పష్టం చేశారు. నూనెపల్లె బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటున్నందున అక్కడ బస్సుల నిలుపుదల కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటంకన్నా, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా వాహనాలు నడపాలని డ్రైవర్లకు సూచించారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఇటీవల కాలంలో బస్సు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, చాలావరకు ప్రమాదాలకు డ్రైవర్ల నిర్లక్ష్యమే కారణమవుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి ఒంటిగంట నుంచి రెండు గంటల మధ్య ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఆ సమయంలో డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వాహనాలు నడిపే డ్రైవర్లు పగలు సరిపడ విశ్రాంతి తీసుకొని, ఎదురుగా వస్తున్న వాహనాలను గమనిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనం నడపకముందు వాహన



ఫిట్‌నెస్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో పాటు అవసరమైన అన్ని పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. బ్యాటరీలలో మంటలు చెలరేగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాలకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలను త్వరలోనే ఆన్‌లైన్ ద్వారా సులభంగా పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, డ్రైవర్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని తెలిపారు. బస్సులు, టాక్సీలు, ఆటోలు తదితర వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్లే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించని వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ ఏడాది 2026లో జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రమాదాల్లో కాళ్లు, చేతులు విరిగి జీవితాంతం నరకప్రాయమైన జీవితం గడపాల్సి వచ్చే పరిస్థితులు ఉంటాయని, ప్రతి డ్రైవర్ తన కుటుంబం – భార్య, పిల్లలు, తల్లిదండ్రులను గుర్తు చేసుకొని జాగ్రత్తగా వాహనం నడపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని సంక్షిప్తంగా ప్రస్తావిస్తూ, రోడ్డు ప్రమాదంలో తన తల్లిదండ్రులను కోల్పోయిన బాధ తనకు ఇప్పటికీ వెంటాడుతుందని తెలిపారు. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు శాశ్వతంగా నష్టపోతాయని, అటువంటి విషాదాలు మరెవరికీ ఎదురుకాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ హెచ్చరికలు చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతతో వ్యవహరించి అమాయకుల ప్రాణాలను కాపాడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా లారీ మరియు ఆటో డ్రైవర్ల కోసం కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.





## పదవీ విరమణ ఉపాధ్యాయుడికి పి ఆర్ టి యు నాయకుల సన్మానం



బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 31 : పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడికి పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. బండి ఆత్మకూర్ మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు అన్నం చిన్న భాస్కర్ రెడ్డి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం జరిగిన ఓ సమావేశంలో భాస్కర్ రెడ్డిని సన్మానించారు. పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎన్ వి భాస్కర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై రామ పక్కిరెడ్డి హాజరై భాస్కర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కృష్ణారావు, చంద్రశేఖర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, దేవనాల శ్రీనివాసులు,సుదర్శన్, రెడ్డి,శివ నాగిరెడ్డి, హుస్సేన్ సాహెబ్, జెసి నరసింహులు, రజనీకాంత్ రెడ్డి,బండి ఆత్మకూరు మండల నాయకుడు పి శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, శివప్రసాద్, శ్రీనివాసరెడ్డి, గజేంద్రుడు, శేఖర్ రెడ్డి, తోపాటు వివిధ మండలాల నాయకులు రాజగోపాల్ రెడ్డి, విశ్వనాథ్,ఆనందప్ప, విశ్వనాథరెడ్డి, రాజశేఖర్ రెడ్డి,రఘు, తిమ్మరాజు, శివరామిరెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీ ఈశ్వర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మద్దిలేటి, వెంకటేశ్వర్ రెడ్డి,మహిళా ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, శోభారాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో ఆలయ చైర్మన్లు ప్రమాణ స్వీకారం.



సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం మరియు శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాలకు సంబంధించిన ఆలయ చైర్మన్ ల నియామకం ఆధ్యాత్మిక వాతావరణం లో జరిగింది. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ గా శ్రీమతి కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి ఎక్స్ ఆఫీసులో మెంబర్గా శ్రీ పి. శ్రీనివాసచార్యులు ధర్మకర్తలుగా కల్లూరి అలేఖ్య, చిలకల శ్రీదేవి, బోయ శివపార్వతి, చాకరజాముల సుబ్బయ్య, ఎర్రగుడి నాగేశ్వరమ్మ , కేడం వెంకటలక్ష్మమ్మ . శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ చైర్మన్ గా బోయ మారినాయుడు, కో అప్షన్ మెంబర్ గా తంబళ్ల శివప్రసాద్, ధర్మకర్తలుగా మల్లు పృథ్వి రాజ్ కుమార్ రెడ్డి, మల్లెల మల్లేశ్వరమ్మ,జి రెడ్డి చిన్న సుబ్బారెడ్డి, చాకరజావేముల వెంకటరమణ, చిలుకల లత, రాగిపోగుల ఓబులమ్మ. తదితర ఆలయాలకు సంబంధించిన చైర్మన్ లతో ధర్మకర్తలతో దేవాలయ ఇన్స్పెక్టర్ మరియు గ్రూప్ దేవాలయాల ఈఓ ప్రమాణ స్వీకారం చేపించి వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ చేతుల మీదుగా నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి మరియు మాజీ సర్పంచ్ శేష ఓబులరెడ్డి ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో నియామక పత్రాలను ధర్మకర్తల మండలికి అందజేశారు, ముందుగా మంగళ వాయిద్యాలు, బంతిపూల వర్షం మధ్య స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారికి శేష ఓబులరెడ్డి చింతకుంట్ల బూసిరెడ్డి ప్రస్తుతం చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన శకుంతలమ్మ మారినాయుడు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గ్రూప్ దేవాలయాల ఈవో మరియు ఇన్స్పెక్టర్ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయ చైర్మన్ కల్లూరి శకుంతలమ్మను మారి నాయుడులను స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు నేడు పాలకమండలి చైర్మన్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని ఆలయాల పవిత్రతను ఆచార సాంప్రదాయాలను కాపాడుతూ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆలయ చైర్మన్ శకుంతలమ్మను పెద్ద సంఖ్యలో మానవులు తరలివచ్చి పూలమాలలు పట్టు శాలువాలు కప్పి సన్మానం చేశారు. మారి నాయుడును సైతం భారీ సంఖ్యలో పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. అనంతరం ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యుల వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కోటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖులు మరియు నీటి సంఘం చైర్మన్ సూర్య రామా మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి ఎంపీటీసీ కుందూరు మోహన్ రెడ్డి, సర్పంచ్ భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి,డి మురళి తదితరులు పాల్గొన్నారు. రెండు దేవాలయాల ధర్మకర్తలిమండలి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆలయ ప్రాంగణం ప్రజలతో కిక్కిరిసిపోయింది.



## ఒక్కరోజులో రూ.72 వేలు తగ్గిన వెండి, 2 శాతం క్షీణించిన బంగారం

బంగారం, వెండి ధరలు శనివారం భారీగా పతనమయ్యాయి. గత కొన్ని రోజులుగా ఈ ఖరీదైన లోహాలు అమాంతం పెరిగిన విషయం తెలిసిందే. దీంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపుతుండటంతో రెండు రోజులుగా బంగారం, వెండి ధరలు క్షీణిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఈ రోజు కిలో వెండి ధర 19 శాతం నష్టపోయి రూ.3.12 లక్షలు, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 2 శాతం క్షీణించి రూ.1.65 లక్షలు పలికింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం వెండి ధర కిలో 18.85 శాతం లేదా రూ.72,500 క్షీణించి రూ.3,12,000 పలికింది. గత కొన్ని రోజులుగా ఆకాశాన్నంటేలా పెరుగుతున్న వెండి ధరలు వరుసగా రెండు రోజులు భారీ నష్టాన్ని చూశాయి. గురువారం కిలో వెండి ధర రూ.4 లక్షలు దాటింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు 11 శాతం పడిపోయాయి. కామెక్స్‌లో వెండి ధర 31 శాతం క్షీణించింది.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 31 నంది పత్రిక దేశంలోనే అత్యధిక పెన్షన్స్ ను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నెల నెల లబ్దిదారులకు టంచన్ గా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకే దక్కుతుందని ఆయన తెలిపారు. ఆరవ డివిజన్ పరిధిలోని కొత్తపల్లిలో లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అందించారు. పెన్షన్ ఎవరు అందిస్తున్నారు, పెన్షన్ సక్రమంగా అందుతుందా అని ఎమ్మెల్యే లబ్దిదారులను ప్రశ్నించగా సక్రమంగా టంచన్ గా అందుతున్నదని సమాధానం ఇచ్చారు. ఫిబ్రవరి ఒకటవ తేది ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ప్రభుత్వం పెన్షన్ ను అందించామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నగరంలో పద్దెనిమిది వేల ఐదువందల ఐదువందలా ఇరవై ఒక్క మందికి నెలనెలా ఎనిమిది కోట్ల అరవై ఒక్క లక్షలు అందిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదా శివమ్, నగరపాలక సంస్థ రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 2 నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు

బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 31 : బండి ఆత్మకూరు మండలంలో ఫిబ్రవరి 2వ తేదీ నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు బండి ఆత్మకూరు ఎంపీడీవో గాయత్రి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 2 నుండి 6వ తేదీ వరకు 16 నుండి 20 తేది వరకు స్పెషల్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఆధార్ స్పెషల్ క్యాంపులలో బయోమెట్రిక్ విధానాన్ని నమోదు చేసుకొని వారికి ప్రత్యేకంగా మండలంలోని పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 2న కడమల కాలవలోనూ మూడు నాలుగు తేదీలలో బండి ఆత్మకూరులోనూ, ఐదున సంత జూటూరులోనూ, 6న లింగాపురం గ్రామంలో క్యాంపులను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 16న నారాయణపురం లోను, 17న పెద్దదేవలాపురంలోనూ, 18 న పరమటూరులోనూ, 19 ఎర్రగుంట్లలోనూ, 20న ఏకోడూరు గ్రామంలో క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## సి డి ఎం ఎ చే ఉత్తమ అవార్డు స్వీకరించిన బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ హరి ప్రసాద్.




బేతంచెర్ల జనవరి 31 ( నందిపత్రిక ). ఎపి.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖప్రాంతీయ సమావేశం అనంత పురం రీజియన్ 42 యుఎల్ బిలు జనవరి 30 వ తేదిన ఆర్యభట్ట ఆడిటోరియం,3 వ అంతస్తు, డాక్టర్ ఎపిజె.అబ్దుల్ కలాం న్యూ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, జెఎన్ టి యు రోడ్, అనంతపురం నందు,జరిగిన సమావేశంలో బేతంచెర్ల నగర పంచాయతీ వారి శానిటేషన్ ,వీధి దీపాలు మరియు పన్ను వసూల్లలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి నందుకు,సీ.డీ.ఎం.ఎ చే, బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ డి.హరిప్రసాద్ ఉత్తమ అవార్డు స్వీకరించారు. కమీషనర్ డి. హరిప్రసాద్ మరియు బేతంచర్ల నగర పంచాయతీ వారి కృషి, అంకిత భావం మరియు పరిపాలనలో అత్యుత్తమ సేవలను గుర్తించి, మమ్మల్ని సత్కరించిన సి.డి.ఎం.ఎ కు బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ హరిప్రసాద్ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.బేతంచెర్ల నగర పంచాయతీ అత్యుత్తమ పని తీరుకు గాను,మా నగర పంచాయతీకి బహుమతి ప్రదానం చేసినందుకు మీకు, మా బేతంచర్ల సిబ్బంది అందరి తరుపున, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము.మీ విలువైన ప్రోత్సాహం, మా నగర పంచాయతీ సిబ్బందిలో మరింత ఉత్సాహం, బాధ్యతా భావాన్ని పెంపొందించింది. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, ఇది మాకు గొప్ప ప్రేరణగా నిలుస్తుంది.ఇలాగే భవిష్యత్తులో కూడా,మీ మార్గ దర్శకత్వం మరియు సహకారం అందించాలని నగర పంచాయితీ కమీషనర్ మరియు సిబ్బంది ధన్యవాదములు తెలియ జేశారు.

## చర్లపల్లి వద్ద విషాద ఘటన

### తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య

### రైలుకింద పడి బలవన్మరణం

నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. రైలుకింద పడి ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. శనివారం తెల్లవారుజామున చర్లపల్లి – ఘట్కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టుగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన పిన్నింటి విజయశాంతి రెడ్డి, విశాల్ రెడ్డి, చైతన్య రెడ్డిగా తెలుస్తోంది. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్

హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పొద్దుపొడుపుకు ముందే ఎన్టీఆర్ భరోసా

### టిడిపి సీనియర్ నేత నీటి సంఘం చైర్మన్ సూర రామ.



శిరివెళ్ల : -(నంది పత్రిక) సమాజంలోని పెన్షన్ దారులకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పొద్దు పొడుపుకు ముందే అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఆసరాగా నిలుస్తున్నదని టిడిపి సీనియర్ నేత నీటి సంఘం చైర్మన్ సూర రామ పేర్కొన్నారు. జనవరి నెల చివరి రోజు ముందుగానే ఫిబ్రవరి నెల పెన్షన్ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే పింఛన్ అందించినట్లు పెన్షన్ పథకం ఆసరాగా నిలుస్తున్నదని సూర రామ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాపు రాయల్ పేట సలాదిపేట సాయిబాబా నగర్ తదితర కాలనీలలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుర రామ మాట్లాడుతూ వృద్ధులు వికలాంగులు, వితంతువులు అనారోగ్యం బారిన పడిన అభాగ్యులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సహాయం వల్ల నెలవారి ఆరోగ్య వైద్య ఖర్చులతో పాటు కొన్ని పేద కుటుంబాలు సైతం వృద్ధులపై విసుగు చెందకుండా ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. అభాగ్యుల సంక్షేమం కోసం ఏకకాలంలోనే పెంచిన పెన్షన్ను పంపిణీ చేసిన ఘనత సెలవులు వస్తే ముందుగానే పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని సూర రామ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అశ్విన్ కుమార్ ఇతర ప్రముఖులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## బద్వేల్ పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పార్టీ శ్రేణులకు పిలుపు

### బద్వేల్ అభివృద్ధి అంటే దోచుకోవడం దాచుకోవడమేనా,????

### 130 కోట్ల నిధుల గోల్ మాల్ పై విచారణ జప్యం ఎందుకో......




బద్వేల్ జనవరి 31నంది పత్రిక: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ సమితి నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ...బద్వేల్ పట్టణ అభివృద్ధి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)వార్డ్ పోరాటాలకు సిద్ధమవుతుందని ఆయన తెలిపారు.గత ప్రభుత్వంలో విడుదల అయిన 130 కోట్లు నిధులతో బద్వేల్ ని అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ నిధులను రాజకీయ నాయకుల పలుకుబడి కలిగిన వారి ఇండ్ల దగ్గరికి,వెంచర్ల దగ్గరికి రోడ్లు వేసి దుర్వినియోగం చేశారని నిధులు దుర్వినియోగం చేశారు.మున్సిపల్ అధికారులు అందులో నిర్లక్ష్యం వహిస్తూ బద్వేల్ పట్టణ అభివృద్ధికి ఆటంకంగా అధికారులే మారడం శోచనీయమన్నారు నేడు ఖర్చు పెడుతున్న 39 కోట్లు పేదల కాలనీలో డ్రైనేజీకి వాడాలని పేదలకు బడుగు బలహీన వర్గాలకు మౌలిక వసతులు కల్పించాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సమరశీల పోటాలను నిర్వహిస్తామని ఆయన అన్నారు.130 కోట్ల నిధులు దుర్వినియోగం పై నిగ్గు తేల్చకపోతే వీధి పోరాటాలకు సిద్ధమై ప్రజలను కూడగట్టి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారి హెచ్చరించారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వము నుండి నిధులు రాబట్టడంలో విఫలం చెందుతున్నారని, ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఆధిపత్య పోరు కోసం పాకులాడడం శోచనీయమని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్,సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు, సహాయ కార్యదర్శులు నాగేశం, నాగరాజు, పడిగ వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు నాగేష్, జిఎల్, విజయమ్మ, మునిరత్నం, నవీన్, నాగ సుబ్బయ్య, విజయ్, పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా శాంతకుమారి ప్రమాణ స్వీకారం..

### మర్రిపాడు మండల ప్రజలు ఆశీర్వదించండి.



మర్రిపాడు జనవరి 31నంది పత్రిక: దైవ సమానులైన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వాద బలంతో. నారాలోకేష్ బాబు దీవెనలతో తెలుగుదేశం పార్టీ పెద్దలందరి సహకారంతో శ్రేయోభిలాషుల ఆశయంతో అభిమానుల ఆశీర్వాదం తో నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా ఫిబ్రవరి ఒకటిన రేపు ఆదివారం నెల్లూరు సి.పి.ఆర్ కళ్యాణ మండపంలోపదవి ప్రమాణ స్వీకారం చేయడానికి నిర్ణయించుకున్నట్లు శాంతి కుమారి తెలిపారు. ఈ శుభ సందర్భంగా మర్రిపాడు మండలంలోని కూటమి నాయకులు జనసేన బిజెపి కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు మండల ప్రజలు ఆగమనాన్ని, ఆశీర్వాదాన్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గాశాంతకుమారి, ఉదయగిరిమాజీశాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

### -ఎంపీడీఓ మేరీ

కొత్తపల్లి - నంది పత్రిక : మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహంచనున్న ఆధార్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ మేరి శనివారం తెలిపారు. విద్యార్థుల ఆధారుకార్డుల్లో తప్పులు ఉన్నా, అడ్రస్, ఆధార్ అప్డేట్, సెల్ నెంబర్, ఇతర మార్పులు చేసుకోదలచిన విద్యార్థులు వారి పాఠశాల ప్రదానోపాధ్యాయుల అనుమతితో సరిచేసుకోవాలని చెప్పారు. మొబైల్ ఆధార్ క్యాంపులు వచ్చేనెల 2,3 వతేదిలలో దుద్యాల జెడ్పీహెచ్ఎస్ నందు, 4న జెడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి నందు. 5న జెడ్పీహెచ్ఎస్ నందు, 6న జెడ్పీహెచ్ఎస్ గువ్వలకుంట్ల గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు వారి విద్యార్థులకు సమాచారం తెలిపి మొబైల్ ఆధార్ క్యాంపులను విజయవంతం చేయాలని కోరారు

# శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు లేదని తేల్చిన సిట్...





## పవిత్రతను దెబ్బతీసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి... హింధువుల మనోభావాలు దెబ్బతీసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి పవన్ కళ్యాణ్ నీ సనాతన ధర్మం ఎక్కడికి పోయింది దేవున్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్న చంద్ర బాబుపాప భీతిలేని చంద్ర బాబు పచ్చకుట్ర పన్నాడు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఇషాక్ భాష.

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక )** సాక్షాత్తు కలియుగ దైవం అయిన శ్రీవెంకటేశ్వర స్వామి పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వులు కలిపారని, కల్తీ చేశారని అపవిత్ర అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దుష్ప్రచారానికి తెరతీశారని, శ్రీవారి పవిత్రతను దెబ్బతీసి ప్రతిష్టను దిగజార్చిన వీరు క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శిల్పార విచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల పట్టణం గుడిపాటిగడ్డలో వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వెలుపల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, రాష్ట్ర మార్కెఫెడ్ ఛైర్మన్ పీపీ నాగిరెడ్డి, రాష్ట్ర వై ఎస్సార్సీపీ కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగి శెట్టి శ్రీధర్, వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి సోనుశేఖర్ రెడ్డి, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అమృత రాజ్, మున్సిపల్ వింగ్ వైసీపీ అధ్యక్షుడు టీవై శివయ్య, జిల్లా వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీ వి రమణ, జిల్లా వైసీపీ సెక్రటరీలు దేవనగర్ బాష,హరి, శివనాగిరెడ్డి, జిల్లా వైసీపీ క్రిస్టియన్ సెల్ రవికుమార్, జిల్లా వైసీపీ మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వార్డు వైసీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ దండే బొజ్జయ్య, కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రమణ్యం, వార్డు వైసీపీ నాయకులు ఆర్ల వెంటస్వామి, దండే సుధాకర్, దండే శ్రీనివాసులు, మిద్దె సుబ్బయ్య, గుడిపాటి ప్రసాద్, చందు, రాజు, మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, నంద్యాల అసెంబ్లీ స్థాయి వైసీపీ నాయకులు, వార్డు ఇంచార్జీలు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ... శ్రీవేంకటేశ్వర స్వామి వారిని అడ్డుగా పెట్టుకొని దుష్ట రాజకీ యాలు చేస్తున్న చంద్ర బాబునాయుడు, పవన్ కళ్యాణ్ మరియు పచ్చ పార్టీనాయకులకు పాపభీతిలేదన్నారు. పచ్చముఠా చేసిన ఈ దుర్మార్గమైన చర్యలను హిందూ సమాజం క్షమించదని పేర్కొన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసిన సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుచుల లడ్డూలో జంతువుల కొవ్వు లేదని సిట్ తేల్చిచెప్పడంతో ఇందంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కుట్ర అని తేటతెల్లం అయ్యిందన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ల్యాడ్ టైటిలింగ్ ఆక్ట్ అని, ఓడలో డ్రగ్స్ ఉన్నాయని, 30వేల మంది మహిళలు అదృశ్య అయ్యారని వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాజకీయంగా అడ్డుకోవాలని కుట్రలు పన్ని అనేక అసత్యపు ఆరోణలు చేశారని వాటి లో ఒక్కటీ కూడా ఏ ఒక్కరూకూడా రుజువు చేయలేకపోయారన్నారు. చంద్రబాబునాయుడు గెలుపు కోసం అనేక అపద్దాలను మోస్తూ ఎవ్వరినైనా వెన్నుపోటుపొడవడానికి ముందుంటారని విమర్శించారు. తను పచ్చమీడియా అండతో పదే పదే అసత్యపు ప్రచారాలను చేస్తూ ప్రజలను నమ్మించేందుకు ప్రసారాలు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని, ఆందోళచెందేలా చేశారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి చైర్మన్ గా వైవీసుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిని ఎన్నుకుంటే వారు హిందువులు కాదు క్రిస్టియన్లని దుష్ ప్రచారాని తెరలేపారన్నారు. పరకాయ ప్రవేశం చేసినట్లుగా రాత్రి పడుకొని పొద్దున్నే రంగులు వేసుకొని స్టేజి ముందుకు వచ్చి ఎర్రదుస్తులు వేసుకున్న పవన్ కళ్యాణ్ మాదిరి వీరు కాదని నిజమై భక్తి విశ్వాసాలు ఉన్నవారని పేర్కొన్నారు. తిరుమల వద్ద 2003 సంవత్సరంలో నక్సల్స్ చేసిన దాడి లో శ్రీవారి చలువ వల్ల ఆశీర్వాదాల చల్ల ప్రాణాలతో బ్రతికి బయటపడ్డాడని గుర్తు చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందన్న ఆరోపణలపై వైవీ సుబ్బారెడ్డి సుప్రీం కోర్టుకు వెళ్లి సీబీఐ విచారణ చేయించాలని కోరడం జరిగిదన్నారు. సిట్ జరిగిన విచారణలో క్లీన్ చీట్ ఇచ్చాని తెలిపారు. ఈ విషయంపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు పాపపరిహారం చేసుకోవాలని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాన్ చెబుతున్న సనాత ధర్మం ఎక్కడికి పోయిందని, ఎర్రదుస్తులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. చిత్త శుద్ధిలేని పవన్ కళ్యాణ్ ఏఒక్క దానిపై స్టాండ్ తీసుకున్నాడా అని ప్రశ్నించారు.

# భారతీయ ఇతిహాసాలు వెలుగుదివ్వెలు

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



**బనగానపల్లె. జనవరి 31. (నంది పత్రిక ):** భారతీయ ఇతిహాసాలు వెలుగుదివ్వెలని, మానవ జాతి ఉన్నంతవరకు అవి సమాజం ఎలా నడుచుకోవాలో, ఎలా నడుచుకుంటే మనిషి గొప్ప వారవుతారు, అనే విషయాలు సమాజానికి నేర్పుతూనే ఉంటాయని తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బనగానపల్లె మండలం, చెరువు పల్లె గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సంస్కృతిక కార్యక్రమాలు శనివారం ముగిశాయి. ఇందులో భాగంగా మూడు రోజులు జయదేవానందచే స్వామి ధార్మిక ప్రవచనాలు, నాలుగు రోజులు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ గ్రామీణ బ్యాంకు విశ్రాంత అధికారి మరియు ఆలయ ధర్మకర్త కె. పెద్దమోహన్ రెడ్డి, రామిరెడ్డి, చిన్న ఆదిరెడ్డి, మాజీ సర్పంచులు యం.జయమ్మ, లక్ష్మీ మద్దిలేటి, చిన్న పుల్లారెడ్డి, ఎస్.నగేశ్, హార్మోనిష్టు కె.ప్రసాద్, తబలిష్ఠు జె. మహేశ్, మద్దిలేటి, శేఖర్, పెద్ద తిమ్మయ్య, మిద్దె భూపాల్, కె. జయమ్మ, యం. లక్ష్మీదేవి, ఎస్. కాంతమ్మ, కె. లక్ష్మీదేవి, భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శనలు అవసరం





## -విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, నైతిక విలువలు ముఖ్యం

**నంద్యాల ప్రతినిధి. జనవరి 31 . (నంది పత్రిక ):** నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్, నంద్యాలలో యూఫోరియా 2 కే 26" సాంస్కృతిక మరియు ఫ్యాషన్ ఉత్సవం ఘన నిర్వహించినట్లు ఎండి నంద గుప్త, రోహిత్ లు తెలిపారు. నర్సరీ నుండి హై స్కూల్ వరకు అన్ని తరగతుల విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ర్యాంప్ వాక్‌లు మరియు నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఎంతో అద్భుతంగా ఉండగా, వాటిని చూసిన తల్లిదండ్రులు అపారమైన ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థుల ప్రతిభ,ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించాయి. తల్లిదండ్రులు, అతిథుల ప్రశంసలు కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి.ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్ ఏపీ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ టి. తులసి రెడ్డి మాట్లాడతూ పాఠశాల నిర్వహణ తీరును అభినందిస్తూ, విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అకాడమిక్స్‌తో పాటు సాంస్కృతిక విద్య కూడా అవసరమని అన్నారు.టీడీపీ యువ నాయకుడు ఎన్ఎండీ ఫయాజ్ మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శనలు ప్రశంసనీయం అని పేర్కొని, లక్ష్యసాధనలో నిరంతర కృషి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కౌన్సిలర్ కాండే శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రుల చురుకైన భాగస్వామ్యం చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు మరియు పాఠశాల పాత్ర కీలకమని తెలిపారు.డా. అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, నైతిక విలువలు కూడా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.పాజిటివ్ లెర్నింగ్ వాతావరణాన్ని కల్పిస్తున్న పాఠశాల నిర్వహణను అభినందించారు.ఈ కార్యక్రమం తల్లిదండ్రులు మరియు అతిథుల అపూర్వ స్పందనతో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ చరిత్రలో ఒక మరిచిపోలేని ఘట్టంగా నిలిచిందని ప్రిన్సిపాల్ ముమీన్ అన్నారు.




# రాష్ట్ర ఏపీపిఎస్సీ గ్రూప్ 1 లో ఎంపికైన నంద్యాల వాసి మౌనిక



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక )** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన ఏపీపిఎస్సీ గ్రూప్ 1 ఫలితాలలో 87 మంది రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక కాగా, అందులో నంద్యాల ఎన్జీవో కాలనీ కి చెందిన మౌనిక ఎంపిడిఓ ఉద్యోగానికి ఎంపికయ్యారు. మౌనిక దివంగత ప్రముఖ వైద్యులు డాక్టర్ తిప్పారెడ్డి మనవరాలు. మౌనిక ఎంపికైన విషయం ఆమె తల్లి తండ్రులు లక్ష్మీ మోహన్ రెడ్డి, సౌజన్య కుమారి పాత్రికేయులకు తెలిపారు. మౌనిక స్థానిక గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పదవ తరగతి వరకు, రావూస్ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి కంచి ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, ఎంబీఏ లలో ఉత్తీర్ణత సాధించింది. క్రీడలలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడ లో ఐదు సార్లు స్టార్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకున్నది. కొంత కాలం పోస్టల్ శాఖలో పని చేసి తదుపరి మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్ శాఖలో బెంగళూరు లో పని చేస్తూ ఏపీపిఎస్సీ పరీక్షలకు సిద్ధం కావడం జరిగింది. ఈ పరీక్షలో విజేతగా నిలవడానికి బెంగళూరు లో బ్యాంక్ ఆఫ్ బరోడా లో మేనేజర్ గా పనిచేస్తున్న తన భర్త కృష్ణ కాంత రెడ్డి, తల్లి తండ్రులు లక్ష్మీ మోహన్ రెడ్డి, సౌజన్య కుమారి ల ప్రోత్సాహం కారణమని మౌనిక తెలిపారు. పోటీ పరీక్షలకు వెళ్లాలనుకునే వారు ప్రణాళిక బద్దంగా, సమయాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమ శిక్షణ తో పట్టుదల తో కృషి చేస్తే తప్పక అనుకున్న ఫలితాలు సాధించ గలరని అన్నారు. ఈ సందర్భంగా మౌనిక ను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు తదితరులు అభినందించారు.

# సంక్షేమ పథకాల అమలులో టీడిపి ప్రభుత్వం వైపల్యం...

## మాజీ ఎమ్మెల్యే గంగుల.



**రుద్రవరం ప్రతినిధి జనవరి 31 (నంది పత్రిక):** సంక్షేమ పథకాలు అమలు చేయడంలో టిడిపి ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రం రుద్రవరం సమీపంలోని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లో ఆయన మాట్లాడుతూప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ఆయన ప్రస్తావిస్తూ, సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో లడ్డూలో ఎలాంటి జంతు అవశేషాలు కలవలేదని తేలిపోయిందని గుర్తు చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం దైవత్వాన్ని కూడా వాడుకోవడం శోచనీయమని, ఇప్పటికైనా బురద చల్లే రాజకీయాలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. మహిళలకు నెలకు రూ.1500, రైతులకు రూ.20,000 రైతు భరోసా, మరియు 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ వంటి హామీలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ఈ హామీల అమలు కోసం మరియు ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించడానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి త్వరలో తిరిగి పాదయాత్ర చేపట్టబోతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి టిఏ నరసింహారావు, గంగిశెట్టి తిమ్మయ్య, కొల్లం పుల్లయ్య, చంద్రశేఖర్ రెడ్డి, మదర్ సాహెబ్, బాలిశ్వరరెడ్డి, రమణారెడ్డి, కాంత రెడ్డి, పాణ్యం చంద్ర, జయరాముడు,వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం సందర్భంగా యాక్సిడెంట్ ఫ్రీ లో జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న డ్రైవర్ చిలకల గోపాల్.

## 33 ఏళ్లుగా ప్రమాద రహిత సేవలు



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన చిలకల గోపాల్ విధినిర్వహణలో అంకితభావం ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా పనిచేస్తున్న ఆర్టీసీ డ్రైవర్ చిలకల గోపాలను జాతీయ రోడ్డు భద్రత మహోత్సవ సందర్భంగా యాక్సిడెంట్ ఫ్రీ లో జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్నారు. గత 33 సంవత్సరాలుగా ఆయన ఎటువంటి ప్రమాదాలకు తావివ్వకుండా అత్యంత జాగ్రత్తగా బస్సును నడుపుతూ ప్రయాణికులకు క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు. ఆయన పనితీరును గుర్తించిన నంద్యాల ఆర్టీసీ అధికారులు చిలకల గోపాలను బెస్ట్ డ్రైవర్గా గతంలో అవార్డుతో సత్కరించారు. అదేవిధంగా రోటరీ క్లబ్ వారు కూడా సన్మానించడం జరిగింది. ఇప్పుడు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవ సందర్భంగా యాక్సిడెంట్ ఫ్రీ లో జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్నట్లు వారు తెలిపారు. అలాగే కోటపాడు గ్రామస్తులు సైతం గోపాల్ నువ్వు మంచి సేవా తత్వం మానవతా మూర్తిగా గొప్ప వ్యక్తిత్వం కలిగిన మనిషిగా కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆర్టిసి అధికారులు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎంపీపీ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం.





**పంతం నెగ్గించుకున్న టిడిపి.**

**ప్రశాంతంగా ముగిసిన అవిశ్వాస తీర్మానం.**

**అవిశ్వాస తీర్మానానికి హాజరుకాని ఎంపీపీ,వైస్ ఎంపీపీ.**

**ఏడు మంది ఎంపీటీసీల హాజరు.**

జూపాడుబంగ్లా :జనవరి: 31: (నంది పత్రిక ): నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండల ప్రజా పరిషత్ ఎంపీపీ పెయ్యల సువర్ణమ్మ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం లో టిడిపి నెగ్గింది. శనివారం మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో అవిశ్వాస తీర్మానంపై ఎంపీటీసీల ఓటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రిటర్నింగ్ అధికారిగా ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి వ్యవహరించారు. ఉదయము 11 గంటలకు స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో ఆర్డీవో నాగజ్యోతి అధ్యక్షతన ఓటింగ్ కార్యక్రమం నిర్వహించారు . మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఉండగా అందులో ఒక ఎంపీటీసీ చనిపోగా మరో ఎంపీటీసీ రాజీనామా చేశారు. దీంతో 9 మంది ఎంపీటీసీలు హాజరై అవిశ్వాస తీర్మానంపై ఓటు వేయవలసి ఉంది. అందులో ఏడు మంది ఎంపీటీసీలు హాజరై ఎంపీపీ కి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఇద్దరూ ఎంపీటీసీలు హాజరు ఏడు మంది ఎంపీటీసీలు శనివారం జరిగిన అవిశ్వాస తీర్మానానికి హాజరై ఏకగ్రీవంగా ఏడు మంది ఎంపీటీసీలు చేతులు ఎత్తి ఓటు వేశారు. దీంతో ఎంపీపీ సువర్ణమ్మ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం లో నెగ్గినట్లు రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ నాగజ్యోతి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన ఆత్మకూర్ ఆర్డీవో నాగజ్యోతి మాట్లాడుతూ ఎంపీపీ సువర్ణమ్మ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం2/3 వంతు సభ్యులు హాజరు కావాల్సి ఉందన్నారు. ఏడు మంది సభ్యులు చేతులు ఎత్తడంతో అవిశ్వాసం నెగ్గిందన్నారు. దీంతో ఎంపీపీ పెట్టిన అవిశ్వాస తీర్మానం పై అధికార టిడిపి పార్టీ తన పంతం నెరవేర్చుకుంది. ఓటింగ్ తిరిగిన తీరుపై పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కు నివేదిక పంపడం జరుగుతుంది అన్నారు. ఆయన ఉత్తర్వుల మీదకే ప్రత్యేక తేదీన ఎంపీటీసీలు నూతన ఎంపీపీని ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. ఓటింగ్ లో పాల్గొన్న జూపాడు బంగ్లా ఒకటి ఎంపీటీసీ వెంకటమ్మ,రెండవ ఎంపిటిసి కృపాకర్, తరిగోపుల కే.సుజాత, తుడిచెర్ల నాగమణి, పారుమంచాల నీలమ్మ, తంగడంచ వెంకటరమణమ్మ ఎంపీటీసీలు హాజరై చేతులెత్తడంతో అవిశ్వాసంలో టిడిపి నెగ్గినట్లు అధికార పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అవిశ్వాస తీర్మానం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందికొట్కూరు సి.ఐ.టి సుబ్రమణ్యం పర్యవేక్షణలో ఎస్సై మల్లికార్జున, ఏఎస్ఐ సంజీవ ల ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ప్రశాంతంగా కార్యక్రమం జరిగింది. అవిశ్వాసంలో నెగ్గిన అనంతరం టిడిపి నాయకులు ఎంపీటీసీలకు టిడిపి కండువాలు కప్పి హర్షత్రేఖాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ నాగన్న తోపాటు కార్యాలయ సిబ్బంది తోపాటు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి,

నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథరెడ్డి, పగిడాల మండల కన్వీనర్ పలచాని మహేశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు,కే సి సి డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కట్ట పరమేశ్వర్ రెడ్డి, తర్తుర్ దేవస్థానం చైర్మన్ మందటి నారాయణరెడ్డ, పి. గిరీశ్వర్ రెడ్డి,రవికాంత్ పి లింగాపురం వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, శివరాంరెడ్డి,లక్ష్మణ గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండం రమణారెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న,జంగాల పెద్దన్న, కృష్ణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సుధాకర్,రాముడు జాకీర్ హుస్సేన్, వంగల శివరామిరెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడ్డుపడుతున్నందుకే ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం... ఎమ్మెల్యే గిత్త.





**గ్రామాల అభివృద్ధికి అడ్డుపడుతున్న అందుకే..**

**గ్రామాల అభివృద్ధికి సీఎం, లోకేష్, మాండ్ర, గిత్త ల సహకారంతో ముందుకెళ్తాం..**

**రైతు ప్రభుత్వంలో కేసి నీటికి కొదవలేదు... ఎమ్మెల్యే.**

జూపాడు బంగ్లా,జనవరి: 31 :(నంది పత్రిక): జూపాడు బంగ్లా మండలం లోని గ్రామాల అభివృద్ధిని అడ్డుకున్నందుకే మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిపై అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగిందని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పై అవిశ్వాస తీర్మానం నెగ్గిన సందర్భంగా ఎంపీటీసీలు, నాయకులతో ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో లక్షలాది రూపాయల నిధులను కేటాయించడం జరిగింది అన్నారు. ఎంఎన్ఆర్ జిఎస్ 15వ ఆర్థిక సంఘం నిధులు ఇతర నిధులను కేటాయించి గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడుతుంటే బంగ్లా మండలంలోని ప్రజాప్రతి నిధి అడ్డుకోవడంతో అభివృద్ధి పనులు ఆగిపోయాయి అన్నారు. అందుకే ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి నెగ్గడం జరిగిందన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని ప్రధాన నీటి వనరు అయిన కేసీ కెనాల్ కు నీటి విడుదలకు సంబంధించి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సంప్రదించి మార్చి వరకు పంటలు నష్టపోకుండా కేసి నీటిని విడతల వారీగా విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ నీటిని రైతులు సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలని వృధా చేసుకోరాదని ఆయన రైతుల కోరారు. అవిశ్వాస తీర్మానంలో ఎంపీపీ కి వ్యతిరేకంగా ఓటు వేసి వేసిన ఎంపిటిసి లకు అందుకు సహకరించిన టిడిపి మండల జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ లతోపాటు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్,జూపాడు బంగ్లా, నందికొట్కూర్, పగిడ్యాల టిడిపి కన్వీనర్లు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి,మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, పలుచని మహేశ్వర్ రెడ్డి తో పాటు జిల్లా పార్టీ నాయకులు గిరీశ్వర్ రెడ్డి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు లక్ష్మీప్రసన్న, తర్తూరు దేవస్థానం చైర్మన్ మందడి నారాయణరెడ్డి,సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, జంగాల పెద్దన్న,రవికాంత్, మాజీ ఎంపీపీ మందటి వెంకటరమణారెడ్డి, సుధాకర్, కృష్ణారెడ్డి, లక్ష్మణ గౌడ్, రమణారెడ్డి, తూడిచెర్ల బోయ రాముడు, లింగాపురం వేణుగోపాల్ రెడ్డి, కనకయ్య కొట్టాల సుధాకర్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట



**అర్జీదారుల సౌకర్యార్థం నూతన వసతులు**

**నంద్యాల కలెక్టరేట్‌లో నూతన 'రెవెన్యూ క్లినిక్' మరియు సేవా కౌంటర్ల ప్రారంభం**

**అర్జీదారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో, జనవరి 31(నంది పత్రిక):- జిల్లాలో ప్రజల రెవెన్యూ సంబంధిత సమస్యలను వేగవంతంగా, సులభంగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన రెవెన్యూ క్లినిక్ మరియు సేవా కౌంటర్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కౌంటర్ల ప్రారంభ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో నూతన షెడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు కనీస వసతులు కల్పించడం జిల్లా పరిపాలన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నూతన కౌంటర్ల ద్వారా అర్జీల స్వీకరణ ప్రక్రియ మరింత సరళంగా, పారదర్శకంగా మారుతుందని, అలాగే సమస్యల పరిష్కారానికి కావాల్సిన సమయం కూడా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, వృద్ధులు మరియు దివ్యాంగులు వ్యయ ప్రయాసలు లేకుండా తమ సమస్యలను త్వరగా విన్నవించుకునేలా ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

**ఈ నూతన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విభాగాలు**

దివ్యాంగులు మరియు పింఛన్ సమస్యల సహాయ కేంద్రం: వృద్ధులు, శారీరక ఇబ్బందులు ఉన్న దివ్యాంగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా తమ సమస్యలను త్వరితగతిన నమోదు చేసుకునేలా ప్రత్యేక కౌంటర్. రెవెన్యూ క్లినిక్: భూ సంబంధిత అంశాలు సహా ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం. రెవెన్యూ అర్జీల నమోదు & పరిష్కార కేంద్రాలు: రెవెన్యూ అర్జీలను స్వీకరించడం, వాటి ప్రస్తుత స్థితిని తెలియజేయడం కోసం వేర్వేరు కౌంటర్లు. ఇతర అర్జీల నమోదు కేంద్రం: రెవెన్యూయేతర సాధారణ సమస్యలపై వచ్చే అర్జీల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్. విశ్రాంతి మరియు వేచి ఉండే స్థలం: అర్జీదారులు తమ వంతు వచ్చే వరకు సౌకర్యవంతంగా కూర్చునేందుకు ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేసిన విశాలమైన వెయిటింగ్ హాల్.అన్నదాన షెడ్: మధ్యాహ్న సమయంలో అర్జీదారులు ఆకలితో ఇబ్బంది పడకుండా భోజన సదుపాయం కల్పించేందుకు ప్రత్యేకంగా నిర్మించిన షెడ్. ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత ప్రజాభిముఖంగా మారుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.




# ఆరోగ్య తులసి పథకం..ఆరోగ్య భీమా.. ఆరోగ్య భీమా.. ప్రారంభం..

**నంద్యాల నియోజకవర్గ ప్రైవేటు ఉద్యోగస్తులకు అద్భుతమైన ప్రకటన..**

**నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త గోళ్ళ రాజేష్ ప్రవేశపెట్టనున్న "ఆరోగ్య తులసి పథకం.." ప్రారంభం చేయనున్నారు**

**ఈ "ఆరోగ్య తులసి" పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల హెల్త్ కార్డు ప్రైవేట్ ఉద్యోగస్తులకు ఉచితంగా అందించనున్నారు..**



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక ). ఎంత నిరుపేద అయిన,ఎంత అత్యంత అధిక ధనవంతుడైన ఎవరికైనా ఆరోగ్యమే- మహాభాగ్యం ఆరోగ్యమే శ్రీరామరక్ష అలాంటి ఆరోగ్యం ప్రతి ఒక్కరికి ఎంత ముఖ్యమో ఆరోగ్యాన్ని కొన్ని కొన్ని సార్లు కాపాడుకోవడంలో కూడా అంత ఇబ్బంది ఎదురౌతుంది. సాధారణంగా ప్రైవేటు ఉద్యోగస్తులు కొన్ని సందర్భాలలో తమకు వచ్చే జీతాలలోని చాలి చాలని పరిస్థితులలోకుటుంబాన్ని పోషించుకుంటూ మరోవైపు ఎవరికైనా అకస్మాత్తుగా ఆరోగ్యకరంగా ఇబ్బందులు అనారోగ్యం ఎదురైనప్పుడు ఊహించని విధంగా హాస్పిటల్ ఖర్చులు పెరిగినప్పుడు దిక్కుతోచని పరిస్థితులు ఎందరో, ఎన్నోసార్లు చూశారు. మరి అలాంటి పరిస్థితులు వారికి కలగకూడదని ప్రతి ఒక్కరికి కూడా ఆరోగ్య భీమా ఆరోగ్య భీమా ఉండాలని మన నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త ఇప్పటికే నంద్యాల నియోజకవర్గ అనేక రకాలుగా సహాయ సహకారాలు ఆర్థిక సహకారాలు అందిస్తూ ప్రజలందరికీ ఒక ఆత్మబంధువుగా ఎన్నో కార్యక్రమాలు వృత్తిరిత్య నంద్యాలలో అందుబాటులో లేనప్పటికీ కూడా వేరెక్కడో ఉండి తమ వ్యాపారిత్య బిజీగా ఉన్నప్పటికీ నంద్యాల వాసి అయినందున నంద్యాల నియోజకవర్గ ప్రజలపై,నంద్యాలపైన చెరగని ప్రేమ, అభిమానాలు వల్ల నంద్యాల నియోజకవర్గ ప్రజలను తన వంతు సాయంగా ఎన్నో రకాల సహాయ,సహకారాలు అందించాలని మంచి సత్సంకల్పంతో దయార్థ హృదయంతో ముందుకు వెళుతున్నారు లక్షలాది రూపాయలు ఇప్పటికే ఖర్చు పెట్టారు. నేడు ప్రైవేట్ ఉద్యోగస్తుల జీతాలు వారి సమస్యలు దృష్టిలో ఉంచుకొని వారి ఆరోగ్య స్థితిగతులను ఆలోచనచేసి ప్రైవేటు ఉద్యోగస్తులందరికీ ఆరోగ్య తులసి.. పథకం ద్వారా ఆరోగ్య భీమా.., ఆరోగ్య భీమా.. కలగాలని వారికి ఐదు లక్షల రూపాయల హెల్త్ కార్డు.. ఉచితంగా అర్హులైన ప్రైవేట్ ఉద్యోగస్తులందరికీ త్వరలో అందించనున్నారు. ఈ హెల్త్ కార్డు ఐదు లక్షల వరకు ఆపరేషన్లు, సర్జరీలు చేయించుకునేందుకు హెల్త్ కార్డు ఉపయోగపడుతుంది.హెల్త్ కార్డు కలిగిన సభ్యులకు ఐదు లక్షల రూపాయలు సంబంధిత యాజమాన్యమే భరిస్తుంది

**అరుగ్య తులసి పథకం..**

**అర్హతలు..** 1.ప్రైవేటు ఉద్యోగస్తులు విధులు నిర్వహిస్తున్న యాజమాన్యం ప్రభుత్వానికి జి.ఎస్టి కలిగిన సంస్థ అయిన ఉండాలి.. 2. ప్రైవేటు ఉద్యోగస్తులు నంద్యాల నియోజకవర్గ వాసులై ఉండాలి.. 3. వాళ్లు ఏ సంస్థలో పనిచేస్తున్నారో ఆ సంస్థ ఐడి కార్డు కలిగి ఉండాలి.."లేదా" ఆ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి తమ యాజమాన్యం సిఫార్సు చేసే పత్రం కలిగి ఉండాలి..

**తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఈ పథకం వర్తించదు..**

ఆధార్ కార్డు జిరాక్స్.. సంస్థ గుర్తింపు కార్డు.. రెండు ఫోటోలు..

# రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానం.. మార్కెట్ యార్డ్ చైర్మన్



బనగానపల్లె జనవరి 31నందిపత్రిక రక్త దానం చేయడం ప్రాణదానం తో సమానమని బనగానపల్లె మార్కెట్ సొసైటీ చైర్మన్ కాట్రేడ్డి మల్లికార్జున రెడ్డి అన్నారు.ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ అధ్వర్యంలో బనగానపల్లె లో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, టంగుటూరి శీనయ్య లు ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అవసరమైన సమయాల్లో వారికి గ్రూపు సంబంధించిన రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకుంటుడటం తో స్థానిక ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు అవసరమైన వారికీ ఆపద సమయాల్లో రక్తాన్ని సరఫరా చేస్తూ మంచి కార్యక్రమం చేస్తున్నదని అన్నారు. యువకులు సమాజంలో చెడు అలవాట్లకు దూరమై ఇటువంటి మంచి కార్యక్రమాలకు చేయూతనిస్తూ ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలలో ముందు ఉండి ప్రోత్సాహించాలని పేర్కొన్నారు.ఇటువంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఒకరిని చూసి ఇంకొకరు కార్యక్రమాలు చేయాలననే ఆసక్తి వస్తుందని చెప్పారు. ఈరోజు రక్తదాన కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని అలాగే రక్తదానం చేసిన వారికి ప్రశంసపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు.అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన కూరగాయల మార్కెట్ శేఖర్,పిఎస్ నాగరాజు,మాతా రవి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి,సాయిరాం,గోల్డ్ నిజాం,మణి,జాకీర్,మస్తాన్, జావీద్,ఉదయ్,షాహీద్,రఫీ,పబ్జి కుర్రాడు,పెద్దకొట్టాల పుల్లయ్య,ఆళ్లగడ్డ చిరంజీవి, ఉయ్యాలవాడ బాబు,అబ్దుల్,యుగంధర్,రంజిత్, అమ్మాడి మూవీ టీం మరియు తదితరులు పాల్గొన్నారు..

# మొత్కలపల్లె లో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**సంక్షేమంలో మన రాష్ట్రమే ఆదర్శం**

**మొత్కలపల్లె సర్పంచ్ భూమా వెంకట వేణు గోపాల్ రెడ్డి**



శిరివెళ్ళ(నంది పత్రిక) ( మొత్కలపల్లె ) : గ్రామంలో ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు శనివారం నాడు మొత్కలపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామ పంచాయితీ సర్పంచ్ భూమా వెంకట వేణు గోపాల్ రెడ్డి , మండల ప్రధాన కార్య దర్శి శివ రామిరెడ్డిలు కూటమి పార్టీల ముఖ్య నాయకులు మరియు సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు అందుతున్న ఆర్థిక భరోసా పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనంతటి గొప్ప సంక్షేమ పథకాలు , సేవా కార్యక్రమాలు మన కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందనిపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఇటువంటి ప్రభుత్వాన్ని పొందడం రాష్ట్ర ప్రజల అదృష్టమని పింఛన్ల పంపిణీ ద్వారా వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మోత్కల పల్లె కూటమి పార్టీల నాయకులు , సచివాలయ సిబ్బంది , పింఛన్ లబ్ధిదారులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని కేజీ రహదారిపై డివైడర్లు.. లైటింగ్ ఏర్పాట్లపై నిర్లక్ష్యం తగదు: చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి.





**ముస్లింల స్మశాన వాటిక రహదారిలో చెత్త డంపింగ్ యార్డ్ సరికాదు.. కౌన్సిలర్ చాంద్ భాషా.**

**గృహ లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వడంలో అధికారుల గందరగోళం తగదు.. కౌన్సిలర్ చిన్న రాజు.**

**పారిశుధ్యం, స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.. కౌన్సిలర్ రాహుఫ్.**

**నందికొట్కూరు జనవరి 31( నంది పత్రిక)** నందికొట్కూరు పట్టణంలోనే కేజీ రహదారిపై 3 కోట్ల నిధులతో డివైడర్లు మరియు లైటింగ్ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని, పట్టణ అభివృద్ధిలో నిర్లక్ష్యం వహించరాదని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోనే స్థానిక జైకిసాన్ పార్క్ నందు కమిషనర్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపాలిటీ మేనేజర్ సృహలత అజెండాలో పొందుపరిచిన అంశాలను చదివి వినిపించారు. అనంతరం సమావేశంలో 24 వార్డు కౌన్సిలర్ చాంద్ బాషా తమ వార్డు పరిధిలోని ఉన్న డంపింగ్ యార్డ్ నుండి వెలువడే పొగతో వచ్చే దుర్వాసనతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట విచ్చలవిడిగా మాంసపు విక్రయదారులు జీవాలను వధించడం వల్ల ఏర్పడే పరిసరాల అపరిశుభ్రత వల్ల దుర్వాసన వస్తుందని, ఈ సమస్యలపై అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు. అనంతరం ఒకటో వార్డ్ కౌన్సిలర్ చిన్నరాజు పలు సమస్యలపై సమావేశంలో మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇల్లు మంజూరైన రెవిన్ అధికారులు మరియు హౌసింగ్ అధికారి సమన్వయ లోపంతో పొజిషన్ సర్టిఫికెట్స్ జారీ చేయకపోవడంతో తీవ్ర గందరగోళం అయోమయ పరిస్థితిలో ఉండడానికి అధికారం నిర్లక్ష్యమే కారణమని, ప్రభుత్వమే పథకాలు ఇస్తూ అధికారులు ఆపడం ఏమిటంటే ఆయన హౌసింగ్ మరియు రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తూ నిలదీశారు. త్వరలోనే సమస్యలు పరిష్కారం చూపాలని ఆయన కోరారు. 17 వార్డు కౌన్సిలర్ రావుఫ్ మాట్లాడుతూ వార్డుల నందు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు, పరిసరాల స్వచ్ఛత లో పారిశుధ్యపనులు, సురక్షితమైన త్రాగునీరు అందించడం మన బాధ్యతని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కౌన్సిలర్స్ సమావేశం దృష్టికి తీసుకువచ్చిన పలు అంశాలపై చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని అధికారులకు ఆయన సూచించారు. అదేవిధంగా పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కేజీ రహదారిపై డివైడర్లు మరియు లైటింగ్ ఏర్పాట్ల కోసం విడుదలైన మూడు కోట్ల రూపాయల నిధులతో నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆయన అధికారులు అడిగారు. టెండర్ల ప్రక్రియలో నిర్లక్ష్యం వహించరాదని త్వరితగతిన పూర్తి స్థాయిలో చర్యలు తీసుకొని కేజీ రహదారిపై డివైడర్లు లైటింగ్ ఏర్పాట్లు జరగాలని ఆయన అధికారులకు ఆదేశించారు. సభ్యులు మరియు చైర్మన్ సూచించిన పలు అంశాలకు కమిషనర్ వెంకటరామిరెడ్డి సమాధానం తెలియజేస్తూ జంతువు ఉదశాలకు సంబంధించి ప్రత్యేకమైన స్థలం కేటాయించడం జరుగుతుందని, డంపింగ్ యార్డ్ పై తలెత్తే సమస్యల పరిష్కారానికి ఎప్పుడు వచ్చేస్తానని, పట్టణంలో పారిశుధ్యం స్వచ్ఛమైన నీరు ప్రజలకు అందించడమే తమ బాధ్యత అని తప్పకుండా పట్టణ అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ డిఈ నాజిర్, ఆర్వో బాబు, టీపీఓ ఏఈ దినేష్, హౌసింగ్ ఏఈ అరుణ్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్ ఆశీర్వాదమ్మ, కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ గఫార్, శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్స్ లాలు ప్రసాద్, ధర్మారెడ్డి, సురేష్,నాయబ్, మందడి వాణి,దేశెట్టి సుమలత, చింత లక్ష్మీదేవి, సుజాత, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పశు సంపద పెంపొందించడమే లక్ష్యం ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్.




**రుద్రవరం ప్రతినిధి జనవరి 31 (నంది పత్రిక):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ప్రవేశపెట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పశు సంపదను పెంపొందించుకోవడం రక్షించు కోవడమే లక్ష్యంగా కొనసాగుతున్నాయని రుద్రవరం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ పేర్కొన్నారు. రుద్రవరం మండల పరిధిలోని పేరూరు గ్రామంలో శుక్రవారం పశు ఆరోగ్య శిబిరాలలో పాల్గొని వందలాది మూగజీవాలకు ఆయన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ మాట్లాడుతూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పాడి పరిశ్రమ రైతన్నలకు వరాల వంటివని అన్నారు. ప్రతి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు.పశువుల ఆరోగ్య రక్షణ, వ్యాధుల నివారణ మరియు శాస్త్రీయ పశుపోషణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధుల చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, ఉచిత టీకాలు మరియు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలియజేశారు. పాడి పరిశ్రమను నమ్ముకొని పశుపోషనే ధ్యేయంగా జీవిస్తున్న కుటుంబాలకు పశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత పశు పోషకులందరిపై ఉందని ఈ ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పశుసంపదను పెంపొందించు కోవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ పేర్కొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన మహిళ కుటుంబానికి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆర్థిక సాయం.

**5వేల ఆర్థిక సాయం అందించిన ఓల్డ్ బి.ఎస్.ఆర్ టీం, వైసిపి నాయకులు**



**నందికొట్కూరు జనవరి 31(నంది పత్రిక )** నందికొట్కూరు పట్టణంలో నీలి సికారి పేటలో నివాసమున్న లక్ష్మీ ఆయన మహిళా అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్నా వైసిపి రాష్ట్ర యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాలతో శనివారం వైఎస్ఆర్సిపి నాయకులు పట్టణ అధ్యక్షులు మన్సూర్, ఓల్డ్ బి ఎస్ ఆర్ టీం సభ్యులు లడ్డు, సమియుల్లా, మాబాషా, గాంధీనగర్ భాష, అబ్దుల్లా, అబ్దుల్ కరీం మృతురాలు కుటుంబం వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బి ఎస్ఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## దర్శి మున్సిపల్ కమిషనర్ ఇంట్లో ఏసిబి సోదాలు

ప్రకాశం జిల్లా దర్శి మున్సిపల్ కమిషనర్ యాదల మహేశ్వర రావు ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఏసీబీ సోదాలు చేపట్టింది. దర్శి, నరసరావుపేటలోని మహేశ్వర రావు ఇళ్లలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అలాగే ఆయన బంధువులు, స్నేహితుల నివాసాల్లోనూ సోదాలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టుకున్నారని మున్సిపల్ కమిషనర్‌పై ఆరోపణలు ఉన్నాయి.

## విమల స్కూల్లో పండగల 32వ వార్షికోత్సవ వేడుకలు




**శిరివేళ్ళ: (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల విమల ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు పండగల ఘనంగా 32వ వార్షికోత్సవ మేనేజర్ కరుణ సిస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చర్చి ఫాదర్, లాయరు పలువురు గ్రామ పెద్దలు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు, చిన్నారుల సాంస్కృతి కార్యక్రమాలను అలరించాయి. వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహగా బహుమతులు అందజేశారు. పూర్వ విద్యార్థులకు విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోట్ అందించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ తర సిబ్బంది పాల్గొన్నారు.



## సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. నేతలు, న్యాయవాదులతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు శుక్రవారం నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. ఆదివారం నాటి సిట్ విచారణ అంశంపై చర్చిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తోసిపుచ్చిన విషయం తెలిసిందే. అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్‌లోనే విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని పేర్కొంది. దీంతో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద హడావుడి నెలకొంది. సిట్ నోటీసులపై మాజీ సీఎం కేసీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. నందినగర్ నివాసంలో సిట్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తనని విచారించవచ్చన్న విజ్ఞప్తిని తిరస్కరించి నందినగర్ కే రావాలని సిట్ అధికారులు అంటున్నారు. సిట్ నోటీసులపై న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం కేసీఆర్ తీసుకుబోయే నిర్ణయంపై ఉత్కంఠ చెలరేగుతుంది. .అయితే ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలతో గులబీ బాస్ కేసీఆర్ సమావేశం అయ్యారు. ఫామ్ హౌస్ లోనే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు ఉన్నారు. నేడు మరోసారి బిఆర్ఎస్ కీలక నేతలతో కెసిఆర్ సమావేశం సమావేశం అయ్యారు. మరోవైపు ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ పార్టీలో చేరికల ప్రోగ్రాం కొనసాగుతుంది.

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాదిగ ను హత్య చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలి.

**బేతంచెర్ల ఎం ఆర్ పి ఎస్.**



**బేతంచెర్ల,జనవరి 31 ( నందిపత్రిక ).** ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, టి.యం. రమేష్ మాదిగ మరణం మాదిగ జాతికి తీరని లోటు. హత్య చేసిన దండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎం ఆర్ పి ఎస్ డోన్ నియోజకవర్గ అధ్యక్షులు నత్తి సత్యం మాదిగ, బేతంచెర్ల ప్రధాన కార్యదర్శి జొల్లు మద్దిలేటి మాదిగ, బేతంచెర్ల మండల అధ్యక్షుడు ఎస్. మాధవస్వామి మాదిగ, బాల శేఖర్ మాదిగ వారు మాట్లాడుతూ డిమాండ్ చేశారు. 30న సాయంత్రం వాకింగ్‌కు వెళ్లిన సమయంలో, అమానుషంగా ట్రాక్టరుతోడ్యాస్ చేసి, రాడ్లతో దాడి చేసి ఆయనను బలి తీసుకోవడం అత్యంత హేయమైన చర్య. ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి ఆయన తుదిశ్వాస విడవడం,ఉద్యమ లోకాన్ని కన్నీటి పర్యంతం చేస్తోంది. దశాబ్దాల కాలంగా మాదిగ ఉప కులాల రిజర్వేషన్ల కోసం, అణ గారిన వర్గాల హక్కుల కోసం రమేష్ మాదిగ ముందుండి పోరాడారు. ఎంఆర్పిఎస్ సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, ఎంతోమంది యువతను ఉద్యమ బాటలో నడిపించిన గొప్ప మార్గదర్శి ఆయన. ఎన్ని ఒడు దుడుకులు ఎదురైనా మాదిగల ఆత్మ గౌరవం కోసం రాజీలేని పోరాటం చేసిన ఉద్యమకారుడు. రమేష్ మాదిగ మరణంతో మాదిగ జాతి ఒక బలమైన గొంతుకను కోల్పోయింది. కేవలం ఒక కుటుంబానికో, ఒక సంస్థకో పరిమితం కాదు; ఇది మొత్తం సామాజిక పోరాటానికే పెద్ద దెబ్బ. ఈ అమానుష దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఆయన కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

## కుప్పంలో పింఛన్లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు




**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) జనవరి 31** కుప్పం నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఇంటింటి కెళ్ళి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం బెగ్గిల పల్లి లో లబ్ధిదారుల వద్దకెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు గురించి పెన్షన్ దారులకు వివరించారు. బెగ్గిల పల్లి గ్రామస్తులు ముఖ్యమంత్రి పెన్షన్ అందించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## 122 కేజీ ల 498 గ్రాముల గంజాయిని ద్వంసం చేసిన జిల్లా పోలీసు అధికారులు....



**నంద్యాల క్రైం, జనవరి31(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా మాదకద్రవ్య నిర్మూలన కమిటీ నంద్యాల జిల్లాలోని 11 పోలీస్ స్టేషన్లలో గంజాయి పై 36 కేసులు నమోదు కాగా ఈ కేసులలో స్వాధీనం చేసుకున్న 122కేజీల 498 గ్రాముల గంజాయిని నాశనం చేయడానికి ఎన్డిపిఎస్ చట్టం నిబంధనల ప్రకారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, నంద్యాల జిల్లా డీడీసీ కమిటీ సభ్యులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మరియు పంచాయతీదారుల సమక్షంలో శనివారం జెఎస్డబ్ల్యూ సిమెంట్ లిమిటెడ్ (జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ) మెషినరీలో గంజాయిని దహనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్, డిఎస్పీ ప్రమోద్, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి, సంబంధిత ఎస్ హెచ్ లు (ఇన్స్పెక్టర్లు) డీడీసీ కమిటీ సభ్యులు, గడివేముల తాసిల్దార్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ , ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు వీఆర్వో లు పాల్గొన్నారు.

## కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం

కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఎస్బిఐ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. ఉదయం 7 గంటలకు ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు రిషద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిని దుండగులు వెంబడించి.. కాల్పులు జరిపారు. రూ. 6 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి తూటా గాయమైంది. అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. ఘటనాస్థలిలో సీసీటీవీ ఫుటేజీని సుల్తాన్ బజార్ పోలీసులు పరిశీలిస్తున్నారు. బైకుపై వచ్చిన ఇద్దరు దుండుగులు కాల్పులు జరిపి డబ్బు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు రిషద్‌ను నాంపల్లిలోని వస్త్ర వ్యాపారిగా గుర్తించారు. ఘటనాస్థలిని డీసీసీ శిల్పవల్లి పరిశీలించారు. క్లూస్ టీమ్స్ ఇప్పటికే ప్రాథమిక వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఉదయం 6:30 నుంచి 7 గంటల మధ్య ఘటన జరిగినట్లు మాకు సమాచారం అందింది. కాల్పులు జరిగిన వెంటనే అలర్ట్ అయ్యాం. నిందితుల కోసం ఐదు బృందాలు గాలిస్తున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇలా జరగడం దురదృష్టకరం. నిందితులు తప్పించుకోలేరని అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక శక్తి వనరుల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తూ విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నది...

### కలెక్టరేట్ మార్గంలో ఏర్పాటుచేసిన సోలార్ లైట్లు ప్రారంభించిన రాష్ట్ర విద్యుత్ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 31 నంది పత్రిక** భవ్య భీమవరంలో భాగంగా విస్సాకోడేరు వంతెన నుండి కాలువ గట్టు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణం వరకు, తిరుమల కళాశాల నుండి భారతీయ విద్యా భవన్ వరకు భీమవరం పురపాలక సంఘం, సోలార్ వెశీడర్స్ సౌజన్యంతో రూ.14.80 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన 30 వాట్స్ సామర్థ్యం కలిగిన 63 సౌర వీధి దీపాలను కముజువారిపాలెం నందు శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదకత వనరుల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తూ విద్యుత్ పొదుపు మరియు పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వెళ్లే రహదారి వెంబడి ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు ప్రజలకు భద్రతతో పాటు, రాత్రి సమయంలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, ఉద్యోగులు, వాహనదారులకు సోలార్ లైటింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సాంప్రదాయ విద్యుత్ లైట్లుకు బదులుగా సోలార్ ఆధారిత లైటింగ్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ వినియోగం తగ్గడంతో పాటు ప్రభుత్వం ఖర్చులు కూడా ఘనంగా ఆదా అవుతుందని, పర్యావరణానికి మేలు జరుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీ ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు, ఏపి మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పి.ఉషారాణి, ఏపీ ట్రాన్స్కో ఎస్ ఇ జి ఆర్.జె నాగేశ్వరరావు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉషా రాణి, తహసిల్దార్ రావి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ ఎం.రామచంద్రారెడ్డి, ఎలక్ట్రికల్ ఇ ఇ ఎన్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

### ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. ఇది భారతదేశ పార్లమెంటరీ, ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు. అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపంచ ఆర్థిక మందగమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959-64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్ లను, 1967-69 మధ్య 4 బడ్జెట్ లను సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్ లను సమర్పించారు. వీరిద్దరూ వేరు వేరు ప్రధానుల హయాంలలో ఈ బడ్జెట్ లను ప్రవేశ పెట్టారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా 9బడ్జెట్ లను ప్రవేశపెట్టి.. ఒకే ప్రధాని హయాంలో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా సీతారామన్ చరిత్ర సృష్టించనున్నారు. 2020 ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రజెంటేషన్ 2 గంటల 42 నిమిషాల పాటు చేసి అత్యంత పొడవైన బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును నెలకొల్పారు. ఆ సమయంలో ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగానే తన ప్రసంగాన్ని ముగించారు. 1977లో హిరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన తాత్కాలిక బ్జడెట్ ప్రసంగం ఇప్పటివరకు అతి చిన్నదిగా ఉంది. ఇందులో 800 పదాలు మాత్రమే ఉంటాయి-------------



## గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న 5 గురు వ్యక్తులు అరెస్టు..

### అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతాం..డీఎస్పీ ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 31 నంది పత్రిక** ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని శిరివెళ్ల మండలం బోయిలకుంట్ల గ్రామంలో పోలీసులు పెద్ద ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కొందరు వ్యక్తులు నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుండగా పోలీసులు మెరుపు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఆళ్లగడ్డ డీఎస్పీ కొలికేపూడి ప్రమోద్ తెలిపారు. శనివారం తమ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూబోయలకుంట్ల సమీపంలోని ఆశ్రమం వద్ద నుంచి 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు మద్దిలేటి, కోడూరు శ్రీనివాసులు, గురు స్వామి, షేక్ అబ్దుల్ నబీ, గఫార్ బేగ్ అనే వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు మద్దిలేటిపై ఇప్పటికే నాలుగు కేసులు ఉన్నట్లు డీఎస్పీ ప్రమోద్ వెల్లడించారు. ఈ దాడుల్లో సీఐ రాము, ఎస్సై జయప్ప పాల్గొన్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేసిన ఏబియం పాలెం టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్.



**నందికొట్కూరు జనవరి 31( నంది పత్రిక)** నందికొట్కూరు పట్టణంలో ఏబీయం పాలెం నందు శనివారం సచివాలయ సిబ్బంది మరియు టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు పెన్షన్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్ల నగదును అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వృద్ధులకు,వికలాంగుల కు పెన్షన్స్ పెంచి, సెలవు దినాలు సమీపిస్తే ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయాన అందిస్తూ వారి కుటుంబాలలో సంతోషాన్ని నింపుతున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందనీ ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్పంలో ప్రతి శ్రామికుడు భాగస్వామి కావాలి..





### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 31, నంది పత్రిక** వీరవాసరం మండలం వడ్డిగూడెం, పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామాలలో ఉపాధిహామీ కూలీలతో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ భేటీ అయ్యారు. విబిజి రామ్ జీ (ఎదీ+ =ూవీ +) పథకంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారాన్ని నమ్మవద్దు - పథకం అమలులో పారదర్శకతే మోదీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. దేశాభివృద్ధిలో శ్రామికుల పాత్ర అత్యంత కీలకమని, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ప్రతి కూలీని భాగస్వామిని చేయడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. శనివారం వీరవాసరం మండలం వడ్డిగూడెం, పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామలలో ఆయన పర్యటించారు. మొదట వడ్డీగూడెం గ్రామంలో పంటకాలువ పూడికతీత పనుల్లో నిమగ్నమైన ఉపాధి హామీ కూలీలను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలతో కలిసి కూర్చుని వారితో నేరుగా ముచ్చటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాత ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+ూ) స్థానంలో విప్లవాత్మక మార్పులతో తీసుకువచ్చిన 'ఎదీ + =ూవీ +' (వికసిత్ భారత్ - గ్రామీణ ఉపాధి మరియు జీవనోపాధి హామీ మిషన్ ) పథకం గురించి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కూలీలకు వివరించారు. గతంలో కేవలం 100 రోజులుగా ఉన్న పని దినాలను ఇప్పుడు 125 రోజులకు పెంచడం జరిగిందని, గతంలో చేసిన పనికి వేతనాల కోసం నెలల తరబడి నిరీక్షించాల్సి వచ్చేదని, కానీ నేడు ఈ నూతన చట్టం ద్వారా వారం రోజుల్లోనే, గరిష్టంగా 15 రోజుల్లోపు వేతనాలు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయటం జరుగుతుంది అని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. ఈ పథకానికి పేరు మార్చడంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వాలు కేవలం ప్రచారం కోసమే పథకాలకు తమ నాయకుల పేర్లు పెట్టుకోవడానికి ప్రాధాన్యత ఇచ్చాయని, కానీ మోదీ ప్రభుత్వం పథకం యొక్క నాణ్యత, పారదర్శకతపై దృష్టి పెట్టిందని అన్నారు. రాజీవ్ గాంధీ క్రీడాకారుడు కాకపోయినా ఖేల్ రత్న అని పేరు పెట్టారని, ఇందిరా ఆవాస్ యోజన, జగనన్న గోరుముద్ద వంటి పేర్లతో గత పాలకులు కాలక్షేపం చేశారని దుయ్యబట్టారు. పేరు ఏదైనా, పేదవాడికి మేలు జరగాలనేదే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని, ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. వ్యవసాయ రంగాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పథకంలో కీలక సంస్కరణలు తెచ్చామని, సాగు మరియు కోతల సమయంలో కూలీల కొరత తలెత్తకుండా ఏడాదిలో 60 రోజుల విరామం ఇచ్చేలా నిబంధనలు రూపొందించామని దీని వల్ల రైతులకు కూలీలకు ఎంతో ప్రయోజనకరమని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. కేవలం గుంతలు తీయడమే కాకుండా, గ్రామాల్లో నీటి భద్రత, సిమెంట్ రోడ్లు, గిడ్డంగుల వంటి శాశ్వత ఆస్తుల నిర్మాణంపై ఈ పథకం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆయన వివరించారు. పథకం అమలులో అవినీతికి తావులేకుండా సాంకేతికతను



జోడించామని,=ూ× ఆధారిత పర్యవేక్షణ, +ూ, బయోమెట్రిక్ హాజరు ద్వారా పారదర్శకత పాటిస్తున్నామని అన్నారు. ఒకవేళ సకాలంలో పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి కూడా చెల్లించేలా చట్టంలో నిబంధనలు ఉన్నాయని, చేసిన ప్రతి పైసా ఖర్చుకు సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సైదు శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు వెంద్ర దివాకర్, నీటి సంఘం డి.సి. చైర్మన్ ఆకుల లీలా కృష్ణమూర్తి, ఎం.పి.టి.సి విజయలక్ష్మి, కూరెళ్ల నరసింహా రావు, కొల్లి వెంకట్రావు, జనసేన అధ్యక్షులు జవ్వాది బాలాజీ, బీజేపీ, జనసేన, తెలుగుదేశం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నోరు అదుపులో పెట్టుకో.. అంబటి రాంబాబు

### యస్.ముర్తుజావలి నందికొట్కూరు సొసైటీ చైర్మన్.



**నందికొట్కూరు జనవరి 31( నంది పత్రిక)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పై అంబంటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలను నందికొట్కూర్ సొసైటీ చైర్మెన్ ముర్తుజావలి తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండి, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న బాధ్యతాయుత స్థానంలో ఉండి ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం అత్యంత విచారకరమని అన్నారు. అంబంటి రాంబాబు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో కనీస ఇంగిత జ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్న ఇలాంటి ప్రజాప్రతినిధులకు ప్రజలు నోటితో కాకుండా చెప్పులతో సమాధానం చెబుతారని హెచ్చరించారు.

## భీమవరం పట్టణాని సుందరంగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి అభినందనీయం;

### రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 31, నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు భవ్య భీమవరం కార్యక్రమంలో భాగంగా సుందరీకరించిన హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్కును, పార్కులో ఏర్పాటు చేసిన సోలార్ లైటింగ్ యూనిట్ ను శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. అనంతరం పార్కులో ఏర్పాటు చేసిన గౌతమ బుద్ధ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక శ్రద్ధతో పార్కును ఇంత సుందరంగా అభివృద్ధి చేశారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను, హౌసింగ్ బోర్డ్ కాలనీ అసోసియేషన్ సభ్యులను, మంత్రి రవికుమార్ అభినందించారు. ఈ పార్కు భీమవరం ప్రజలకు ముఖ్యంగా హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ అసోసియేషన్ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలను దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి వెంట రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణం రాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర పీ ఎ సి చైర్మన్, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కుమార్ రెడ్డి, ఆర్టీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రారెడ్డి, ఎమ్మార్వో రావి రాంబాబు, హౌసింగ్ బోర్డ్ కాలనీ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.రామారావు, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కంతేటి వెంకటరాజు, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# భీమవరంలో నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్...

### లబ్ధిదారులను ఆప్యాయతగా పలకరిస్తూ మాటామంతి ... రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో అందజేస్తున్న పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి... రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్..

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 31 నంది పత్రిక** భీమవరం పట్నం 6వ వార్డు బొక్కావారిపాలెంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్ పర్సన్ పీతల సుజాత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి లబ్ధిదారులను ఆప్యాయతగా పలకరించి సమయానికి పింఛన్ అందుతుందా, ప్రభుత్వ పథకాలు వస్తున్నాయా, ఆరోగ్యం ఎలా ఉంది అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంకు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న పింఛన్ల మొత్తాన్ని పెద్ద ఎత్తున పెంచడంతోపాటు, నిర్ణీత తేదీలలోనే అందించడం మీరందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. పెద్దవారు, దివ్యాంగులు, వితంతువులు వారి అవసరాల నిమిత్తం డబ్బు కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండకూడదనే ఆలోచనతో ప్రభుత్వం నెలలో మొదటి తేదీ సెలవు అయితే ఒకరోజు ముందుగానే పింఛన్లను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం



చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఐటిడిఏ నిధులు ఖర్చు చేస్తే కఠిన చర్యలు-ఐటిడిఏ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ**

**గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల పనులు మార్చ్,31వ తేదీ నాటికి పూర్తిచేయాలి**

**గిరిజనుల వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ పై చర్యలు**

**ఐటిడిఏ కార్యక్రమాలను అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 31 : నంది పత్రిక** గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజనులు గిరిజనుల సామజిక, ఆర్థిక అభివృద్ధికి , గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి జన్ మన్ యోజన, ధర్తి ఆబా జనభాగిదారి అభియాన్ వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి జన్ మన్ యోజన, తదితర కార్యక్రమాల ద్వారా మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు గృహాలు, త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, విద్యా, ఆరోగ్య సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేసిందని, వాటికి సంబందించిన పనులను మార్చ్ నెలాఖరు నాటికి పూర్తిచేసి, నిధులు పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు. పంచాయతీ రాజ్ ద్వారా మంజూరైన 12 రోడ్లుకు సంబందించి 56 పనులను పూర్తిచేయాలన్నారు. రోడ్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ పనులకు సంబంధించి అటవీ శాఖ నుండి అనుమతులు వెంటనే పొంది పనులు ప్రారంభించాలన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి స్వయం సహాయక సంఘ సభ్యులకు అదనపు రుణాలు అందించి గృహాలు నిర్దేశించిన సమయంలోగా పూర్తిఅయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా పథకం ద్వారా 86 పనులు మంజూరుకాగా, 78 పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు 15 రోజులలో పూర్తిచేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలోని 86 గ్రామాలకు గాను 81 గ్రామాలలో విద్యుత్ సౌకర్యం అందించారని, మిగిలిన 5 గ్రామాలలో విద్యుత్ సౌకర్యం పనులు పూర్తి చేయాలన్నారు. మొబైల్ టవర్ల ఏర్పాటు పనులను కూడా ఫిబ్రవరి లోగా పూర్తి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలోని పాఠశాలలు, వసతి గృహాలకు కావలసిన త్రాగునీరు, టాయిలెట్లు, వంటి సౌకర్యాలపై రెండురోజుల్లోగా ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలన్నారు. అన్ని గిరిజన పాఠశాలలు, వసతి గృహాలలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి అవి పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు;. గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించి, జాబ్ మేళాలు ఏర్పాటుచేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఐటిడిఏ నిధులు వినియోగిస్తే కఠిన చర్యలు-ఐటిడిఏ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ-జిల్లా కలెక్టర్ ఐటిడిఏ లో అకౌంట్స్ అధికారి బదిలీ అయి 3 నెలలు అయినప్పటికీ వారి స్థానంలో వేరొకరిని నియమించకపోవడం, నిధులు వినియోగంపై ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్ పై కలెక్టర్ వెట్రిసెల్వి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటిడిఏ నిధులను జిల్లా కలెక్టర్ అనుమతితో మాత్రమే ఖర్చు చేయాలన్నారు. ఐటిడిఏ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేయిస్తానని, జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా నిధులు వినియోగించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఐటిడిఏ పరిధిలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయవలసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పనుల పర్యవేక్షణలో విఫలం కావడం, సమీక్షలో సరైన సమాచారం అందించకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ, పనితీరు మెరుగుపరచుకోవాలని ఐటిడిఏ పిఓ ను ఆదేశించారు. గిరిజనులకు అందించే వైద్య సేవలపై కలెక్టర్



అసంతృప్తి: గిరిజన ప్రాంతాలలో గత 9 నెలల్లో 281 మంది మహిళలకు అబార్షన్స్ కావడం, 319 మంది పుట్టిన పిల్లలు నమోదు కాకపోవడం, ఎన్ సి డి సర్వే, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల వివరాలు, రక్తహీనత తో బాధపడుతున్న ప్రజల వివరాలు, అందుకు తీసుకున్న చర్యలు, ఇమ్యూనైజేషన్ , ఐటిడిఏ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రులలో గిరిజనులకు అందుతున్న వైద్యసేవలపై సరైన సమాచారం అందించని ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సురేష్ కుమార్ పనితీరుపై సమగ్ర విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ డా. అమృతం ను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా 281 మహిళలకు అబార్షన్స్ కావడంపై కూడా కేసు వారీగా వివరాలు సమర్పించాలని డిఎంహెచ్ఓ ని కలెక్టర్ ఆదేశించారు. గిరిజన ప్రాంతాలలో బాల్య వివాహాల కారణంగా అబార్షన్స్ అవుతున్నాయని ఐటిడిఏ పి ఓ రాములు నాయక్ తెలియజేయడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాల్య వివాహాలు అరికట్టాల్సిన అధికారులు, జరుగుతున్నాయని తెలియజేయడం బాధ్యతా రాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా. పి .జె. అమృతం, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాథ్ బాబు, ఐసిడిఎస్ పీడీ శారద, డిఈఓ వెంకటలక్ష్మమ్మ , డిఆర్డిఆ పీడీ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ, ఐటిడిఏ లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి, సాంకేతికంగా రాణించారు..

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 31 నంది పత్రిక** ఇంటర్ మీడియట్లో ఉత్తీర్ణులై, సౌజ్ఞ భాష నందు ప్రావీణ్యత కలిగిన బధిర విద్యార్థులకు భీమవరం కలెక్టరేట్ నందు శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఉచితంగా చరవాణిలను అందజేశారు. నిబంధనల మేరకు అర్హత కలిగిన పేద విద్యార్థులు రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరములు ఆపై వయస్సు కలిగిన, అదేవిధముగా 40% ఆపై వైకల్యము కలిగిన బధిర విభిన్న ప్రతిభావంతులైన 5 మంది విద్యార్థులకు ఒక్కొక్కటి రూ.19,000/- విలువ కలిగిన మొత్తము రు.95,000/-లు వ్యయంతో ఐదు ఆండ్రాయిడ్ ఫోనులను విభిన్న ప్రతిభావంతుల శాఖ ద్వారా సమకూర్చడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ బి.రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి




**ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పిఎం సూర్య పథకం కింద నూరు శాతం ఉచితంగా సోలార్ ప్యానెల్స్ అమరికకు చర్యలు తీసుకుంటున్నాం..**

**విద్యుత్ సరఫరాలేని కాలనీలను గుర్తించి వెంటనే నివేదికను అందజేయాలి**

**గోదావరి పుష్కరాలకు పక్కా ప్రణాళికతో అన్ని ముందస్తు చర్యలను చేపట్టాలని అధికారులకు ఆదేశాలు**

**జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 31 నంది పత్రిక** భీమవరం కలెక్టరేట్ వశిష్ఠ సమావేశ మందిరం నందు శనివారం జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, ఆరిమిల్లి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, ప్రభుత్వ సలహాదారు ఏపీ మైనార్టీ ఎఫైర్స్ చైర్మన్ ఎంఎ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా ప్రగతిపై సమావేశంలో వివరిస్తూ అన్ని రంగాలలో జిల్లాను అభివృద్ధి పథంలో ఉండేందుకు నిరంతరాయంగా కృషి చేస్తున్నామన్నారు. యూరియా కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో అందరికీ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోళ్లను రికార్డు స్థాయిలో పూర్తి చేయడంతో పాటు, ప్రభుత్వ సహకారంతో కొనుగోలు చేసిన 24 గంటల్లోపుగానే రైతులు ఖాతాలలో నగదును జమ చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చిందేందుకు డ్వాక్రా మహిళలతో జిల్లాలో రెండు చాక్లెట్ యూనిట్లను, ఆర్గానిక్ అంగడలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌలు రైతులకు కూడా పంట రుణాలను ఇప్పించే దిశగా పిఏసిఎస్ లో సభ్యత్వ నమోదుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించడం జరిగిందని, అలాగే రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో 100 మంది మత్స్యకారులు ఒక్కొక్కరికి 70 వేల రూపాయల విలువైన పడవలు, వలలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గుర్రపు డెక్క ద్వారా కంపోస్ట్ తయారీ, తదితర అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని వివరించారు. జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. జిల్లాలో గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో అర్హులైన ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులను గుర్తించి నూరు శాతం ఉచితంగా పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్స్ అమర్చేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే నాణ్యమైన పరికరాలను వినియోగిస్తున్నది లేనిది విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో డంపింగ్ యార్డ్ కు అవసరమైన పశ్చిమ ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపాలన్నారు. కౌలు రైతులకు రుణాలు, రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాలలో డంపింగ్ సమస్య ఉందని, దీని పరిష్కారంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ప్రాజెక్టులను పరిశీలించడం జరిగిందన్నారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో మిషనరీ ని ఏర్పాటు చేస్తే ఏ రోజు చెత్త, ఆ రోజే క్లియర్ చేసేందుకు పవర్ ప్లాంట్ కు వినియోగించడం జరుగుతుందన్నారు. దీనిని జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేయడానికి సంబంధిత ప్రాజెక్ట్ అధికారులతో త్వరలో సమావేశము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఇరిగేషన్ డ్రైయిన్ లు, కాలువల్లో తూడును తొలగించేందుకు ఏజెన్సీలకు ఇప్పటికే డబ్బులు చెల్లించడం జరిగిందని, కాంటాక్ట్ గడువు ముగిసే లోపు గుర్రపు డెక్క తొలగించాల్సిందేనని, అలా చేయని పక్షంలో సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రతి సభ్యునికి సమస్యలు తెలియ జేయడానికి కొంత సమయం కేటాయించాలని, సమస్యలు తెలియజేయడానికి పరిష్కరించుకోవటానికి అవకాశం ఉంటుందని అన్నారు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలు ఎంత ముఖ్యమో, రైతులకు అవగాహన కల్పించడం కూడా అంతే ముఖ్యమని రైతులు కోసం కొంత సమయం కేటాయించాలని తెలిపారు. జిల్లాలో రెండవ పంటకు నీటికొరత లేకుండా సాగునీరు అందించాలని సూచించారు. భీమవరం పట్టణంలో పొల్యూషన్ ఎక్కువగా ఉందని ఇక్కడ ప్రజలకు ఎక్కువగా విషవాయులు పీల్చున్నారని, డంపింగు యార్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ఏపి శాసనసభ ఉపసభాపతి, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ మానియోజకవర్గంలో నీటి సంఘాలు, ఇరిగేషన్ అధికారులు ,స్థానిక రైతులు సమన్వయంతో పంటకాలువలు 90 శాతం పైగా చెత్తాచెదారం, పూడిక పనులు పూర్తిచేసుకుని, పంటకాలువలు కళకళ లాడుతున్నాయని అన్నారు. ప్రస్తతం త్రాగునీరు, సాగునీరుకి ఎటువంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. మన జిల్లా నల్లరేగడిలో పామాయిల్ సాగుకు అనుకూలతపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి అధికారులు పూర్తిస్థాయిలో నివేదికను అందించాలన్నారు. ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ అధికారులు, నీటిసంఘాలు ప్రతినిధులు, సంబంధిత రైతులతో నెలకు ఒకసారి సమావేశం నిర్వహించి నట్లయితే రైతులకు మంచి మేలు జరుగుతుందని తెలిపారు.పీఏసి సభ్యులు, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో శాశ్వత పరిష్కారానికి ఉప్పుటేరు డ్రెడ్జిశీగు చేయించుటకు చర్యలు తీసుకోవాలని, అవసర మైతే క్రాఫ్ హాలిడే ప్రకటించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సారి గోనె సంచులు కొరత లేకుండా చూడాలన్నారు. పురుగులు మందులు స్ప్రే చేస్తుండగా ఒక రైతు చనిపోయాడని, మీరు క్షేత్రస్థాయిలోకి వెళ్ళి పరిశీలన చేశారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహించి పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ విఫ్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ గతంలో వ్యవసాయం నియోజక వర్గంలో 30 వేల ఎకరాలు సాగులో ఉండేదని, ఇప్పుడు 5 వేలు ఎకరాలు సాగు మాత్రమే ఉందని ఆవేదనవ్యక్తం చేశారు. వరి పంటకు పూర్వం వైభవం వచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. అవుట్ పాల్స్ స్లూయిజ్ షట్టర్లు, గేట్లు సరిగ్గా పనిచేయుట లేదని, వాటిని రిపేర్లు అవసరం అయితే వాటిస్థానంలో క్రొత్తవి వేయించాలని అన్నారు. గత ప్రభుత్వంలో కాలనీలకు లెవిలింగు పనులు చేయించాలని, విద్యుత్తు శాఖ ఏఇ, ఇతర సిబ్బందిని నియమించాలని కోరారు. ప్రభుత్వ విఫ్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించి, గ్రామాలు అభివృద్ధికి, కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కొంతమంది రైతులు తెలియక అనవసరంగా ఎక్కువగా ఎరువులు వాడుతున్నారని, దీనివల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటు ఉండదని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించి సేంద్రియ ఎరువులు తయారు చేసుకుని వినియోగించు కునేలా అవగాహన సదస్సు నిర్వహించాలన్నారు. దీనివల్ల ఆరోగ్యవంతమైన పంటను పండించుకోవచ్చునని, లాభసాటి వ్యవసాయం రైతులు ఆర్థికంగా బలోపేతం కాగలరని అన్నారు. తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పంట కాలువలకు పటిష్ట చర్యలకు గోస్తాని నదికి రిటైనింగు గోడ నిర్మాణంకు సంబంధించిన ఫైలు సియంవో కార్యాలయంలో పెండింగులో ఉందని, క్లియర్ చేయించినట్లయితే నియోజకవర్గ కాలువలకు



పూర్వవైభం వచ్చి రైతులకు మేలు జరుగుతుందన్నారు. మంచిలి గ్రామంలో సాగునీటికి ఇబ్బందులు ఉన్నాయని స్తంభాలు వేయించి కరెంటు కనెక్షన్ ఇచ్చినట్లయితే సాగనీటి కష్టాలు తీరి రైతులకు మంచిజరుగుతుందన్నారు. ఎక్సైజ్ శాఖ ద్వారా బిసిలకు కొన్ని మద్యం దుకాణాలు కేటాయించాలని నిబంధన ఉండగా కొన్ని నియోజక వర్గాలలో ఒక్క షాపు కూడా కేటాయించలేదని, ఒక్కసారి పరిశీలన చేసి కేటాయింపులు చేయించి బిసిలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి,ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా వివిధ శాఖలు అధికారులు, ఏపి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,ఏపి మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, ఏపీ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏపి భవన నిర్మాణ కార్మిక ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ, ఏపి టైలర్స్ డెవలప్మెంటు కో-ఆపరేటివ్ పెడరేషన్ చైర్మన్ ఏ.వి.వి.యల్. యన్.స్వామి, ఏపి కృష్ణ బలిజ పూసల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, డిసియంయస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు, ఉమ్మడి జిల్లా సాగునీటి సంఘాల అధ్యక్షులు కూనదరాజు మురళీకృష్ణంరాజు, ఏయంసి చైర్మన్ కలిదిండి సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి లడ్డూలో జంతువుల కొవ్వు లేదని సిట్ స్పష్టం చేసింది

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి : శిల్ప భువనేశ్వర్ రెడ్డి

వెలుగోడు, జనవరి 31 (నంది పత్రిక): సాక్షాత్తు కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు లేదని సిట్ స్పష్టంగా తేల్చింది, కావాలనే దుష్ప్రచారానికి తెరలేపి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని నియోజకవర్గం సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వెలుగోడు పట్టణంలోని గండిపేటలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి పవిత్రతను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పచ్చకుట్ర పన్నారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వులు కలిపారని అసత్య ప్రచారం చేసి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారని. సిట్ విచారణలో లడ్డూలో ఎలాంటి కల్తీ లేదని తేలడంతో ఇది పూర్తిగా చంద్రబాబు చేసిన కుట్ర అని తేటతెల్లమైంది. ఎన్నికల్లో గెలవడం కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, డ్రగ్స్ కేసులు, 30 వేల మంది మహిళలు అదృశ్యం అయ్యారంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేశారు, వాటిలో ఒక్కటి కూడా రుజువు కాలేదని అన్నారు. పచ్చమీడియా అండతో పదే పదే అసత్య ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలను నియమిస్తే వారు హిందువులు కాదంటూ దుష్ప్రచారం చేశారు. భక్తి విశ్వాసాలు ఉన్నవారిపై తప్పుడు ఆరోపణలు చేయడం పచ్చపార్టీ నాయకుల అలవాటుగా మారింది.



పవన్ కళ్యాణ్ మాట్లాడే సనాతన ధర్మం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. దేవుణ్ణి రాజకీయ లాభాలకు వాడుకోవడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. చిత్తశుద్ధి లేని రాజకీయాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని. తిరుమల లడ్డూలో కల్తీ ఆరోపణలపై వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించి సీబీఐ విచారణ కోరారని, సిట్ విచారణలో క్లీన్ చిట్ రావడం నిజం వెలుగులోకి వచ్చి. ఈ విషయంపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు పాప పరిహారం చేసుకొని ప్రజలకు, భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లాలం రమేష్, ఇలియాస్ ఖాన్, నసురుల్లా ఖాన్, అంబాల ప్రభాకర్ రెడ్డి, గోవిందు, లాయర్ ఆసిఫ్, కొడవత్ శంకర్, శివన్న సుదర్శనం, నాగేశ్వర్ రెడ్డి, స్వామి రెడ్డి, శేఖర్ రెడ్డి, తెలుగు శీను, తెలుగు రమణ, తెలుగు బీసన్న శీను, నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

# విద్యార్థి దశనుండే సేవాభావం అలవర్చుకోవాలి

## పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

## ఎం ఎల్ సి రామ చంద్రా రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 31, నంది పత్రిక విద్యార్థి దశ నుండే సేవాభావం అలవర్చుకోవాలని పచ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఎం వి రామ చంద్రా రెడ్డి తెలిపారు. అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పార్వేట ఉత్సవం సందర్భంగా శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రజ్ఞ కళాశాలలో ప్రజ్ఞ విద్యాసంస్థల చైర్మన్ హేమలతరెడ్డి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కార్మిక ఉద్యోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇద్యర్థిని, విద్యార్థులకు సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా, కోశాధికారి వై ఎన్ చంద్రశేఖర్, ప్రజ్ఞ నర్సింహారెడ్డి, ప్రజ్ఞ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివరాం రెడ్డి, హెచ్ఎం భాష, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్తులు, ఆళ్లగడ్డ మున్సిపాలిటి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంబోతు లాగా వ్యవహరిస్తున్న అంబటి రాంబాబు

**అంబటి వ్యాఖ్యలు క్షమించరానివి**
**సంఘవిద్రోహ శక్తిగా రాంబాబు వ్యవహరిస్తున్నాడు**
**అంబటి రాంబాబు వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ సీరియస్ గా వ్యవహరించాలి**
**నిప్పులు చెరిగిన రాష్ట్ర న్యాయ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 31 ( నంది పత్రిక ) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై దుర్మార్గపు, అసభ్య పదజాలంతో బహిరంగంగా మాట్లాడిన అంబటి రాంబాబు ఆంబోతు లాగా వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు క్షమించరానివని మంత్రి ఫరూక్ నిప్పులు చెరిగారు. శనివారం నంద్యాలలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. తిరుపతి లడ్డూలో కల్తీ జరిగింది వాస్తవమేనంటూ సిట్ నివేదిక స్పష్టం చేయడంతో వైసిపి నాయకుల్లో వణుకు ప్రారంభమైందని ధ్వజమెత్తారు. ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే దౌర్జన్యంగా వాటిని తీసి వేయడానికి వచ్చిన రాంబాబు , స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలపై బూతులతో మాట్లాడడం దారుణమని అన్నారు. చంద్రబాబు కుటుంబంపై అసభ్య పదజాలం, దుర్మార్గపు మాటలతో అంబటి రాంబాబు మాట్లాడి సంఘవిద్రోహ శక్తిగా తయారయ్యాడని మంత్రి ఫరూక్ విరుచుకుపడ్డారు. మంత్రిగా పని చేసిన వ్యక్తి బహిరంగంగా ఎలా మాట్లాడాలి అన్న విషయాన్ని పక్కన పెట్టి చంద్రబాబు కుటుంబం గురించి దారుణంగా మాట్లాడడం నీచాతి నీచమని మంత్రి అన్నారు. వైసీపీ నాయకులకు చట్టసభల్లో కూడా ఇలాగే బూతులతో మాట్లాడటం వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. మంత్రిగా, శాసనమండలి చైర్మన్ గా, ఎంతో సీనియర్ గా ఉన్న తనపై కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో శాసనమండలిలో జోగి రమేష్ ఇదేవిధంగా మాట్లాడిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. జోగి రమేష్ మాట్లాడిన అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ పదాలను తీసివేయాలని అప్పట్లోనే శాసనమండలి ప్రివిలైజ్ కమిటీని తాను కోరినప్పటికీ రికార్డుల నుంచి తీసివేయలేదని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికి కూడా అప్పట్లో తనపై జోగి రమేష్ చేసిన అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ పదాలు శాసనమండలి రికార్డుల్లో ఉన్నాయని మంత్రి ఫరూక్ అన్నారు. రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి చంద్రబాబు గురించి అంబటి రాంబాబు ఆంబోతు లాగా మాట్లాడడంపై రాష్ట్ర ప్రజలందరూ వైసిపి తోపాటు, ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును చూసి అసహ్యించుకుంటున్నారని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. అంబటి రాంబాబు పై తక్షణమే కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు, జైలుకు పంపాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అంబటి రాంబాబు వ్యాఖ్యల వ్యవహారాన్ని తెలుగుదేశం పార్టీ సీరియస్ గా తీసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబటి రాంబాబును వదిలేస్తే ఆ పార్టీ నాయకులు మరింత రెచ్చిపోతారని అన్నారు. వైసిపి నాయకులు దుర్మార్గంగా అసభ్యంగా, మాట్లాడుతుంటే ఆ పార్టీ నాయకుడు జగన్ నవ్వుతూ ఆనందపడుతుంటాడని మంత్రి ఫరూక్ ఎద్దేవా చేశారు. తక్షణమే అంబటి రాంబాబును అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# దానాలోకెల్లా వస్త్ర దానం కూడా గొప్పది: ఎస్సై నగీన



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 31 నంది పత్రిక అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాల సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన తిరుమల స్టూడియో ప్రముఖ ఫోటోగ్రాఫర్స్ సుబ్బరాయుడు సోదరుల ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణ ఎస్ఐ నగీన ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్ పాల్గొని 30 మంది అనాథలకు దుప్పట్లు చీరలు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట సందర్భముగా అలాగే తమ తండ్రి జ్ఞాపకార్థంగా గత 15 సంవత్సరాల నుండి అనాథలకు వస్త్ర దానం చేయడం మంచి పరిణామం అన్నారు. దానాలలో వస్త్ర దానం గొప్పదని వృత్తి ఫోటోగ్రాఫర్స్ అయినా వారు చేస్తున్న సేవ అమూల్యమైనదని అందరికీ ఆదర్శప్రాయులుగా సుబ్బరాయుడు సోదరులు నిలిచారన్నారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు సోదరులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఈనాడు సర్దార్, సీనియర్ పాత్రికేయులు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్ పాల్గొన్నారు.

# మహానందీశ్వర స్వామివారి హుండీ ఆదాయం



మహానంది జనవరి 31 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించగా మహానందీశ్వర స్వామివారికి రూ.37,47,126 ఆదాయం వచ్చిందని ఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ 36 రోజులకు ఉభయ దేవాలయాల హుండీల ద్వారా రూ.36,97,920, గో సంరక్షణ రూ.16,695, అన్నదాన హుండీ ద్వారా రూ.32,511 మరియు విదేశీ కరెన్సీ కూడా వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాలకు చెందిన దేవాదాయ ధర్మాదాయ శాఖ డీఈవో ఎస్.మోహన్,దేవస్థానం అధికారులు,సిబ్బంది,ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది, సేవకులు,తదితరులు పాల్గొన్నారు.

# లడ్డు ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేసినందుకు క్షమాపణ చెప్పాలి బద్వేల్లో వైసీపీ డిమాండ్



పోరుమామిళ్ల, జనవరి 31 (నంది పత్రిక) శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యావత్ ప్రపంచంలోని హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బద్వేల్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బద్వేల్ ఎమ్మెల్యే సుధ, మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూడ గత ప్రభుత్వ హయాంలో లడ్డు ప్రసాదంలో పంది కొవ్వు, జంతువుల కొవ్వు, చేప నూనె కలిపారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. ఈ విధంగా మాట్లాడడం రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి స్థాయికి తగదని అన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ సమర్పించిన చార్జ్‌షీట్‌లో లడ్డు ప్రసాదంలో గానీ, నెయ్యిలో గానీ జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో లడ్డు ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేసిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేశ్, పురందేశ్వరి 145 కోట్ల మంది ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే పవన్ కళ్యాణ్ లడ్డు ప్రసాదంపై చేసిన వ్యాఖ్యలకు ప్రాయశ్చిత్తంగా దుర్గమ్మ ఆలయ మెట్లను కడగడం, తిరుమల వెంకటేశ్వర స్వామి దీక్ష తీసుకుని పూజలు నిర్వహించడం కేవలం సినిమా పబ్లిసిటీ కోసమేనని ఆరోపించారు. ఎల్లో మీడియా, ఎల్లో పత్రికలు కూటమి నాయకుల వాఖ్యలను వక్రీకరించి ప్రచారం చేశాయని, ఇప్పుడు సీబీఐ నివేదిక వెలువడిన నేపథ్యంలో ఈ తప్పుడు ప్రచారానికి కూటమి నాయకులే బాధ్యులని అన్నారు. లడ్డు ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేసిన వారికి శ్రీ వెంకటేశ్వర స్వామి తప్పకుండా శిక్ష విధిస్తారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, ఏడు మండలాల నుంచి వచ్చిన వైసీపీ నాయకులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫెడ్ రిజర్వ్ ఛైర్మన్‌గా కెవిన్ వాష్

తాజాగా బంగారం మరియు వెండి ధరలు అనూహ్యంగా పడిపోవడానికి కారణం కెవిన్ వాష్ అని ఆర్థిక విశ్లేషకులు గుర్తించారు. ట్రంప్ ఆయనను ఫెడరల్ రిజర్వ్ తదుపరి ఛైర్మన్‌గా నామినేట్ చేయడంతో గ్లోబల్ మార్కెట్లు ఆందోళనకై గురయ్యాయి. ఫెడరల్ రిజర్వ్ మాజీ గవర్నర్లు వడ్డీ రేట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తారని మార్కెట్ ఇన్వెస్టర్లు బాగా తెలుసు. వడ్డీ రేట్లు పెరిగే అవకాశం ఉన్నందున డాలర్ బలోపేతం ఎక్కువగా జరుగుతుందని అంచనా వేశాయి. దీని వల్ల ఇన్వెస్టర్లు భయాందోళనకు లోనై బంగారం, వెండి అమ్మకాలను భారీగా పెంచారు, ఫలితంగా ధరలు కుప్పకూలిపోయాయి. గతంలో కూడా ఫెడరల్ రిజర్వ్ గవర్నర్లు నామినేట్ అయ్యినప్పుడు బంగారం మరియు వెండి ధరల్లో మార్పులు నమోదయ్యాయి. సాధారణంగా, వడ్డీ రేట్లు పెరిగే సూచనలు వస్తే సౌకర్యవంతమైన ఇన్వెస్ట్‌మెంట్స్ పట్ల భయం పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో, భౌతిక ధాతువులకు దారిచూపే డిమాండ్ తగ్గిపోతుంది, తద్వారా మార్కెట్ ధరల్లో తగ్గుదల జరుగుతుంది.

# అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య.



కేసముద్రం, జనవరి 31(నంది పత్రిక):అనారోగ్యంతో ఉరి వేసుకుని వృద్ధుడు మృతి చెందిన ఘటన కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కల్వల గ్రామానికి చెందిన గడ్డం ముత్తయ్య(70) గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే ఉండేవాడు. ఆ మానసిక భాదను భరించలేక శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేనిది చూసి తన ఇంటి వెనకాల గల రేకులతో ఏర్పాటు చేసుకున్న బాత్రూంలో ఇనుప పైపుకి వైరు తాడుతో ఉరివేసుకొని చనిపోయినట్లు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు సంతానం కాగా మృతుని భార్య గడ్డం ముత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఐ

# బిఆర్ఎస్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం.



కేసముద్రం, జనవరి 31(నంది పత్రిక):కేసముద్రం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి గుగులోత్ సునీత వీరు నాయక్ గెలుపు కోరుతూ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో కట్టు కాలువలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్య మంత్రి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న అవస్థలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బిచ్యనాయక్ తండా సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్, బిఆర్ఎస్ నాయకులు బచ్చు పరమేశ్వర్, వంగాల అశోక్, తారాసింగ్, గుణిగంటి అశోక్, రుద్ర శ్రీకాంత్, రమేష్, కాసు సాయి తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో బిజెపి ఇంటింటి ప్రచారం.

కేసముద్రం, జనవరి 31(నంది పత్రిక):కేసముద్రం మున్సిపల్ ఎన్నికలకు శుక్రవారంతో నామినేషన్ల పర్వం ముగియడంతో శనివారం నుండి అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో బిజెపి అభ్యర్థి బానోత్ శారద రాము ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల మనుగడకు కేంద్ర ప్రభుత్వం నిధులిస్తుందని, బిజెపి పాలనలో దేశం అభివృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీపడుతుందని, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపికి ఓటు వేసి గెలిపించాలని, ఉన్నత విద్యనభ్యసించి(బి.కామ్) ప్రజా సేవకు ముందుకొస్తున్న బానోత్ శారద కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.



# రైతు కుటుంబం నుంచి రాష్ట్ర స్థాయి ఉద్యోగం

## గ్రూప్2లో ఏఎస్ఓగా ఎంపికైన కమలాపురం నవ్య



పోరుమామిళ్ల, జనవరి 31 ( నంది పత్రిక): పోరుమామిళ్ల గ్రామానికి చెందిన కమలాపురం నవ్య గ్రూప్2 పరీక్షలో విజయం సాధించి ఏఎస్ఓ (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ జీఏడీ)గా విజయవాడలో ఉద్యోగం సాధించింది. నవ్య తండ్రి కీర్తిశేషులు కమలాపురం పిరారెడ్డి కాగా, తల్లి జయలక్ష్మి. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, పెద్ద కూతురు డాక్టర్ బీడీఎస్ పూర్తి చేసి ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. చిన్న కూతురు నవ్య చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయినా, తల్లి జయలక్ష్మి కష్టపడి చదివించి ఈ స్థాయికి తీసుకొచ్చారు. నవ్య ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పోరుమామిళ్లలో చదివి, ఇంటర్మీడియట్ విజయవాడలో పూర్తి చేసింది. అనంతరం కడపలోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఎంటెక్ పూర్తి చేసింది. రైతు కుటుంబం నుంచి వచ్చి, అనేక కష్టాలను అధిగమిస్తూ గ్రూప్2లో ఉద్యోగం సాధించడం ద్వారా నవ్య గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచిందని పలువురు అభినందించారు. తల్లి జయలక్ష్మి త్యాగ ఫలితమే ఈ విజయం అని

# ఓరుగల్లు భద్రకాళి అమ్మవారి దైవ సన్నిధిలోస్టేట్ క్యాలెండర్ ఆవిష్కరణ





## ఎన్ హెచ్ ఆర్ సి. అక్షరజ్యోతి దిన పత్రిక స్టేట్ క్యాలెండర్ ఆవిష్కరణ

వరంగల్ జిల్లా ప్రతినిధి : జనవరి 31( నంది పత్రిక ) జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో వరంగల్ లోని ప్రసిద్ధ భద్రకాళి దైవ సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆవిష్కరించారు. రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ను చూసి ఆనందించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కమిటీ నాయకులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ దేశంలోని పలు రాష్ట్ర కమిటీలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లా కమిటీలు, మండల కమిటీలు పూర్తి చేసుకొని పేద ప్రజల పక్షాన బలమైన ప్రజావేదికగా నిలబడుతూ ప్రజల అభిమానం పొందుతున్నదని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించే బాధ్యత తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. 33 జిల్లాలలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన జిల్లా కమిటీలకు, రాష్ట్ర నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మెరుగు రాంబాబు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బండి సదానందం, వరంగల్ జిల్లా అధ్యక్షులు యారా మధుకర్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాదే స్వరూప్ రెడ్డి, ఎన్ హెచ్ ఆర్ సి. హనుమకొండ జిల్లా ప్రచార కార్యదర్శి డాక్టర్ సిహెచ్ భాస్కర్, గ్రేటర్ వరంగల్ నాయకులు గూడూరు నరేందర్, కోమండ్ల శ్రీనివాస్, రామ్మూర్తి, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు కనుకుంట్ల దిలీప్ కుమార్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్, హనుమకొండ మండల అధ్యక్షులు చల్లగురుగుల కుమారస్వామి, కాజీపేట మండల అధ్యక్షులు బాబురావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక



కేసముద్రం, జనవరి 31(నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం హనుమంతరావు నగర్ కాలనీ 5వ వార్డుకు సంబంధించిన బిఆర్ఎస్ కార్యకర్తలు శనివారం మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమా, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహబూబాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రావిళ్ళ మహేష్, బోనగిరి శ్రీకాంత్, బోనగిరి రాజశేఖర్, సంతోష్, నీరుటి రంజిత్, కొమ్ము గణేష్ లకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పాయిరాల ప్రభాకర్, లకావత్ బాలు నాయక్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, పోకల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.ం

## కొమ్ము భద్రమ్మ కుటుంబానికి పరామర్శ



కేసముద్రం, జనవరి 31(నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ కి చెందిన కొమ్ము భద్రమ్మ ఇటీవల మరణించడంతో విలేజ్ కేసముద్రంకు చెందిన నారబోయిన రమేష్, మేకల సురేష్ లు భద్రమ్మ కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. అనంతరం నారబోయిన రమేష్ 1 క్వింటా బియ్యం, మేకల సురేష్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కడబోయిన కృష్ణ, నారబోయిన నరేష్, వేల్పుల సునీల్, సంజీవ, స్టాలిన్, మహమ్మద్, నిమ్మల సారయ్య, గుండెల సంపత్, కర్నె కుమార్, కోడి కుమార్, బోడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపాలిటీలో పోటీ చేయు అభ్యర్థులు 123.
### ఫిబ్రవరి 3వరకు ఉపసంహరణకు అవకాశం.




కేసముద్రం, జనవరి 31(నంది పత్రిక): కేసముద్రం మున్సిపాలిటీ లోని 16 వార్డులకు పోటీ చేయు మొత్తం అభ్యర్థులు 123మంది. జనవరి 30తో నామినేషన్ గడువు ముగియడంతో శనివారం అధికారులు 16 వార్డులకు వచ్చిన నామినేషన్ల స్క్రూటినీ నిర్వహించారు. దాఖలైన నామినేషన్ లలో ఒక్కటి కూడా తిరస్కరణకు గురికాలేదు. దీంతో మొత్తం 16 వార్డులకు వచ్చిన 167 నామినేషన్ లలో 123 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కొందరు రెండు సెట్ల నామినేషన్ లను సమర్పించారు. బిజెపి నుండి 18, సిపిఎం నుండి ఒకటి, కాంగ్రెస్ నుండి 58, బిఆర్ఎస్ నుండి 35, స్వతంత్రులు 9, ఇతర పార్టీల నుండి ఇద్దరి పోటీలో ఉన్నారు. కాగా ఫిబ్రవరి 01 నుండి 03వరకు తమ అభ్యర్థిత్వం ఉపసంహరణకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ద్విముఖరూపుడు జగన్మోహనుడు.

మంత్రాలయం జనవరి31 (నందిదినపత్రిక ప్రతినిధి) ద్విముఖరూపుడు జగన్మోహనుడు.ఆత్రేయపురం (కోనసీమ జిల్లా)ముందు పురుషరూపం వెనుక భాగాన స్త్రీరూపంతో ఏక శిలలో శివ, విష్ణువులు సాక్షాత్కరించే అద్భుత నిలయం ర్యాలీ జగన్మోహినీ కేశవస్వామి ఆలయం. సృష్టికి ఆదిలోనే స్వయంభూ క్షేత్రంగా ఖ్యాతిగాంచిన ఈపుణ్య క్షేత్రంలో ముందుభాగంలో కేశవరూపం, వెనుక భాగంలో జగన్మోహినీ స్త్రీరూప ఆకారంలో స్వయంభూగా అవతరించాడు. స్త్రీపురుష రూపధారణలో కొలువైన శివ, విష్ణు దేవతామూర్తులను దర్శించుకుంటే సర్వపాపాలు హరిస్తాయని భక్తుల విశ్వాసం. ఈఆలయంలో మరో విశేషమేమంటే భక్తులందరికి గర్భాలయ ప్రవేశం ఉండటం విశేషం. శివాలయంలో నీరు ఇంకిపోవడం, జగన్మోహనుడి ఆలయంలో స్వామివారి పాదాలనుంచి నిరంతరం గంగ ఉద్భవించడం సృష్టి రహస్యాలుగా చరిత్ర చెబుతోంది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుంచి ర్యాలి చేరుకొనేందుకు గంట సమయం పడుతుంది. రావులపాలెం చేరుకున్న భక్తులు అక్కడి నుంచి ఊబలంక మీదుగా ర్యాలీ చేరుకొనేందుకు 6కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. రావులపాలెం బస్టాండు నుంచి రెండు గంటలకోసారి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండటంతో పాటు ప్రైవేటు వాహనాల ద్వారా ర్యాలీ దివ్యక్షేత్రానికి చేరుకోవచ్చు.

## సంకెళ్ళు... స్వేచ్ఛ సంకెళ్లు కనబడని స్వేచ్ఛ

కష్టాన్ని మరిచే గెలుపు ఓటమితో చేసుకునేఒప్పందం కునుకులేని నయనం పూర్తి కాని స్వప్నం ఓర్పుని కోరే సమయం, సమయం కోరే జీతం కోసం ఉరుకులు పరుగుల పయనంభవిష్యత్తు కోసం వర్తమానాన్ని వదిలే వైనం విశ్రాంతికై జరిగే అవిశ్రాంత పోరాటందప్పిక ఒక ప్రక్క, విషం కలిసిన నీరు ఓప్రక్క తాగినా మరణం, తాగకున్నా నిలబడని ప్రాణంపిల్లలకు సమయం ఇవ్వ లేదనే ఆలోచనవృద్ధాప్యంలో వారు సమయం ఇవ్వకపోతే ఆవేదన రోడ్లపై తిరుగుతున్న నైపుణ్యం ఆకాశాన్ని అందించే అదృష్టం రాళ్ళదెబ్బలు తగిలేలా చేసే శాంతిసందేశం హింసను ప్రేరేపిస్తే పూల దండలువేసే జనం సినిమాలకుక్రికెట్టుకు అంకితమైన యవ్వనం మోసానికి తెలివికి, అబద్ధానికి లౌక్యానికి తేడా తెలియని అయోమయం.ఎన్నని చెప్పేది, జీవితం అంటే మీ కథ, నా కథ, మనందరి కథ. ఒక జీవితంలో ఒక కథే ఉండదు. చుట్టూ ఉన్నవారి కథలు ఉపకథలుగా మారతాయి. రాష్ట్రానికి, దేశానికి, ప్రపంచానికి సంబంధించిన సమస్యలు ప్రభావం చూపుతాయి. క్రొత్త బంధాల ఆగమనం సంతోషం కలిగిస్తే, పాత బంధాల నిష్క్రమణ విషాదాన్ని కలిగిస్తుంది. మరొకరి విషయంలో జరిగే సంఘటనలు జాగ్రత్తను నేర్పిస్తాయి. కొందరి కథలు జాలి కలిగిస్తే, ఇంకొందరి కథలు అబ్బురపరుస్తాయి. అయితే ఎవరి కథకు వారు నాయకులు, మిగిలిన వారందరూ – పాత్రధారులు.

### సొంతింటి కల ఎలాగటూ లేదు

మన దేశంలో సొంత ఇల్లు కొనడం అనేది ఒక కల. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ రీత్యా ఒక నగరం నుండి మరో నగరానికి మారే వారి సంఖ్య పెరుగుతోంది. అందుకే ఇప్పుడు అందరి చూపు 'రెంటల్ హౌసింగ్' పై పడింది. రాబోతున్న బడ్జెట్ పై సామాన్యుల నుండి డెవలపర్ల వరకు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ముఖ్యంగా అద్దె ఇళ్ల మార్కెట్ ను ఒక పద్ధతిలోకి తీసుకురావడానికి కేంద్రం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది ఇప్పుడు చర్చగా మారింది. దీనికితోడు దేశంలో గృహనిర్మాణరంగ వ్యయం విపరీతంగా పెరిగింది. స్టీల్, సిమెంట్, ఇతర వస్తువుల ధరల కారణంగా సొంతింటి కల సామాన్యుడు నెరవేర్చుకోలేక పోతున్నాడు. దీంతో అద్దె ఇళ్లే గతవుతున్నాయి. ఈ అద్దెలు నగరాల్లో విపరీతంగా ఉంటున్నాయి. ప్రస్తుతం మన దేశంలో అద్దె ఇళ్ల మార్కెట్ అంతా అసంఘటితంగా ఉంది. దీనిని ఒక ప్రొఫెషనల్ బిజినెస్ గా మార్చాలని నిపుణులు కోరుతున్నారు.

## చేతబడులు అనేవి నిజంగా ఉన్నాయా?
### -వాటి నుండి రక్షణ ఎలా పొందాలి?

మంత్రాలయం జనవరి31 (నందిదినపత్రిక ప్రతినిధి) చేతబడులు దీనిలో ఓచక్కని ధర్మసూక్ష్మం ఉంది. మనకు సాధారణంగా ఓసందేహం కలుగుతూ ఉంటుంది. రాక్షసులకు బ్రహ్మ మొదలగు వారు అటువంటి వరాలు ఇవ్వడం ఎందుకు, విష్ణువు అవతారాలెత్తి ఆరాక్షసులను సంహరించడమెందుకు అని.శ్రద్ధగా నియమనిష్టలతో కఠిన తపస్సుచేస్తే దేవతలువరాలు ఇవ్వం అనడానికి లేదు. మరణం లేకుండా వరము ఇవ్వడానికి కుదరదు. పుట్టిన వారు మరణించవలసినదే. అందుకని అది తప్ప అన్ని రకాల వరాలు ఇస్తూంటారు దేవతలు. వేదాలలోనే అభిచార మంత్రాలు అని ఉన్నాయి. అవి శత్రువుల నాశనాన్ని కోరుతూ చేసేవి.అశ్వత్థామ పాండవులును చంపడానికి ఈహోమం చేసి శివుడినుంచి ఖడ్గంపొందాడు.త్వష్టప్రజాపతి తనకొడుకును చంపిన ఇంద్రుడిని చంపగల వీరుడికోసం ఈహోమం చేయడం,వృత్రాసుర జననం జరిగింది. దక్షయజ్ఞం సమయంలో రుద్రగణాలను ఎదుర్కోవడానికి ఈహోమం చేసి ఋభు గణాలను పుట్టించారు భృగుమహర్షి. మాపూర్వీకులు ఓశాస్త్రిగారు ఉండేవారు మాఅగ్రహారంలో. మహామంత్రవేత్త, అమ్మవారి భక్తుడు. మాగ్రామానికి ఆసమయంలో ఓసన్యాసి దేశాటనం చేస్తూవచ్చి 4 రోజులున్నారు. గ్రామస్తులు అందరూ వెళ్ళి దర్శనం చేసుకుని నమస్కారం పెట్టుకున్నారు. కార్యక్రమం అద్భుతంగా జరిగిందని సంతోషపడ్డారు సన్యాసి. ఆయన మరునాడు వెళ్ళిపోతారనగా ఊర్లో పెద్దాయనని పిలిచి అందరూ వచ్చారు కాని ఫలానా శాస్త్రిగారు రాలేదు, ఓసారి రమ్మనండి అన్నారు. సరే అని శాస్త్రిగారు వెళ్ళారు బావుండదని. నమస్కారం చెయ్యాలనిపించలేదా అని సన్యాసి అడిగితే శాస్త్రిగారు అమ్మవారికి తప్పఇంతవరకూ ఎవరికీ నమస్కారంపెట్టలేదు. మీచేతిలోని దండాన్ని ఇలా పెట్టండి అని అడిగి ఆయన దండాన్ని అక్కడ పెడితే దానికి నమస్కారం పెట్టారు శాస్త్రిగారు. దండం రెండుగా విడిపోయింది. శాస్త్రిగారు ఇంటికి వెళ్ళిపోయారు. సన్యాసి కూడా మహామంత్ర వేత్త. వెడుతూ వెడుతూ అసూయతో శాస్త్రిగారికి చేతబడి చేసి వెళ్ళిపోయాడు. అన్నగారికి ఒంట్లో బావుండ లేదని తెలిసి శాస్త్రిగారి చెల్లెలు వేరే ఊరినుంచి వచ్చారు. ఆవిడ కూడా మహామంత్రవేత్త. శాస్త్రిగారిని చూసి ఆవిడ ఎవరో చేతబడి చేసినట్లు తెలుస్తూంది,నువ్వు అనుమతిస్తే తిప్పేస్తాను అంటే శాస్త్రిగారు ఎందుకమ్మా ఏపాపం మిగిలిపోయిందో ఇప్పుడు జన్మతీసుకోవలసి వచ్చింది. నువ్వు తిప్పేస్తే ఆయన మరణిస్తాడు.నేను మళ్ళీ జన్మ తీసుకోవలసి వస్తుంది. వదిలేయ్ అన్నారుట. మంత్రాలు, చేతబడులు అన్నీ ఉన్నాయి కాని అవి చేయాలంటే తగిన శక్తి ఉండాలి. ఈకాలంలో అటువంటి సాధన కష్టమే అని భావించాలి.

## బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..!

బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు..కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్ధంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## నేడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ నిరసన.
### నిబంధనలకు విరుద్ధంగా కెసిఆర్ కు నోటీసులు

కేసముద్రం, జనవరి 31(నంది పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ విచారిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు శుక్రవారం సాయంత్రం విచారణకు హాజరు కావాలంటూ నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన నోటీసులకు రాష్ట్రమంతా బిఆర్ఎస్ శ్రేణుల నిరసనలకు బిఆర్ఎస్ అధి నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు నేడు ఉదయం 10 గంటలకు కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి మాజీ మండల ప్రజా ప్రతినిధులు ఎంపిపి, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, మార్కెట్, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రస్తుత సర్పంచులు, మండల కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ, మండల అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డుల నుండి పోటీ చేసే అభ్యర్థులు, కార్యకర్తలు భారీగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## పదవుల కోసం కాదు... ప్రజా సేవకై రాజకీయంలోకి.
### కాంగ్రెస్ 15వ వార్డు రెబల్ అభ్యర్థి సరితబాల నాయక్.



కేసముద్రం, జనవరి 31(నంది పత్రిక):పదవుల కోసం కాకుండా ప్రజా సేవ చేయడం కోసమే రాజకీయంలోకి వచ్చినట్లు కేసముద్రం మున్సిపాలిటీ కాంగ్రెస్ 15వ వార్డు రెబల్ అభ్యర్థి సరితబాల నాయక్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ లో క్రియాశీల కార్యకర్తగా పని చేస్తూ, కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వచ్చిన కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు నామినేషన్ వేసినా అధిష్టానం గుర్తించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అధిష్టానం గుర్తించకున్నా ప్రజల తలలో నాలుకలా మెలుగుతూ వారి అవసరాలు తీర్చే అవకాశాన్ని వినియోగించుకుంటానని తెలుపుతూ కాంగ్రెస్ రెబల్ గా 15వ వార్డు నుండి పోటీ చేస్తానని తెలిపారు. వార్డు లోని ప్రతి సమస్య తన బాధ్యత అని, ప్రతి యువత ఆశ తన లక్ష్యమని తెలిపారు. కేసముద్రం అభివృద్ధికి యువత స్వరం వినిపించే సమయం వచ్చిందని, మున్సిపల్ ఎన్నికల్లో అంగోత్ సరితబాల నాయక్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ గెలిపించాలని కోరారు.

## ఆలయం లోపల ఫోటోగ్రఫీకి అనుమతి లేదు.

మంత్రాలయం జనవరి31 గ్రామం చిన్నది కాబట్టి ఆహారం రావులపాలెంనుంచి తీసుకెళ్లడం మంచిది.విశ్వాసం,యాత్రాసౌందర్యంబదిలీ కోరుకునేవారు, కుటుంబ సమస్యల పరిష్కారం కోరేవారు ఈదేవుణ్ణి భక్తితో దర్శిస్తే కార్యసిద్ధి అవుతుందని నమ్మకం. ర్యాలిదర్శనంతో పాటు, వాడపల్లి వెంకటేశ్వర స్వామి పంచారామాలు సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం,అంతర్వేది, కోటిపల్లి, ధవళేశ్వరం బ్యారేజిరాజమండ్రి మార్కండేశ్వర స్వామిఆలయం,కోటిలింగాల రేవు, సారంగధర మెట్టు ఇవన్నీ కలిపి గోదావరి తీర యాత్రను సంపూర్ణం చేసుకోవచ్చు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com